SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS Traditional Cure For Toughest Diseases
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్
D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph: 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com

APTEL RNI NO: 62061/2015


# వార్తావళి

తెలుగు దినపత్రిక

వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006


విశాఖపట్నం : ఆదివారం 27 సెప్టెంబర్ 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 5 | సంచిక 216

## మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు




**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 26 :** గ్రామ-వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. తాజాగా గ్రామవార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకి సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ఉద్యోగుల తరహాలోనే వారికి 180 రోజుల ప్రసూతి సెలవులు కేటాయిస్తూ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ప్రస్తుతం రెండేళ్ల ప్రొబేషన్ కాలంలో విధులు నిర్వహిస్తోన్న గ్రామ-వార్డు సచివాలయ ఉద్యోగులకు ఎలాంటి ప్రసూతి సెలవులను ఇవ్వలేదు. దీనితో వారు కూడా సెలవుల డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మహిళా ఉద్యోగుల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని 180 రోజుల ప్రసూతి సెలవులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నిర్ణయంతో వేల సంఖ్యలో మహిళా ఉద్యోగులకు ప్రసూతి సమయంలో లబ్ది చేకూరనుంది. ఏపీలో వైసీపీ అధికారంలోకి రాగానే గ్రామ వార్డు సచివాలయాలను ప్రతీ జిల్లాలో ఏర్పాటు చేసింది. వీటిలో పనిచేసే ఉద్యోగులకు రూ.15 వేల వేతనం ఇస్తున్నారు. ప్రొబేషన్ కాలం పూర్తి చేసుకున్న తర్వాత మాత్రమే వీరికి సాధారణ ఉద్యోగుల తరహాలో జీత భత్యాలు సెలవులు వర్తిస్తాయి. గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల నుంచి సెలవులపై విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకుని 180 రోజుల ప్రసూతి సెలవులను మంజూరు చేస్తూ ఇవాళ ఉత్తర్వులు ఇచ్చింది.

### ప్రభుత్వ లాంఛనాలతో
## ఎస్పీబీ అంత్యక్రియలు




**చెన్నై:** సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానుల అశ్రునయనాల మధ్య తమిళనాడు ప్రభుత్వ లాంఛనాలతో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అంత్యక్రియలు జరిగాయి. బాలు భార్య సావిత్రమ్మ, తనయుడు ఎస్పీ చరణ్, కుమార్తె పల్లవి, సోదరి శైలజ సహా కుటుంబీకులు చివరి సారిగా చేయాల్సిన క్రతువులు నిర్వహించారు. కొవిడ్ నేపథ్యంలో నిన్న రాత్రే బాలు పార్థీవదేహాన్ని చెన్నై శివారులోని తామరైపాక్కంలో ఉన్న ఎస్పీబీ వ్యవసాయ క్షేత్రానికి తరలించారు. ఇవాళ ఉదయం అక్కడే అంతిమ సంస్కారాలు నిర్వహించారు. బాలు అంతిమ సంస్కారాలకు ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి అనిల్ కుమార్ యాదవ్ హాజరై నివాళులర్పించారు. ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలును కడసారి చూసేందుకు ప్రముఖులు, అభిమానులు తామరైపాక్కం వ్యవసాయక్షేత్రానికి భారీగా తరలిచ్చారు. కొవిడ్ నిబంధనల మేరకు పరిమిత సంఖ్యలోనే అంత్యక్రియలకు అనుమతించారు. సినీ ప్రముఖులు భారతీరాజా, దేవిశ్రీ ప్రసాద్, మనో తదితరులు బాలు భౌతిక కాయాన్ని కడసారి చూసి నివాళులర్పించారు.

**ఎస్పీ బాలుకి కన్నీటి నివాళి**

ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలును కడసారి చూసేందుకు ప్రముఖులు, అభిమానులు చెన్నై శివారులోని తామరైపాక్కం వ్యవసాయక్షేత్రానికి భారీగా తరలివస్తున్నారు. ఏపీ ప్రభుత్వం తరపున జలవనరులశాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ హాజరై బాలు పార్థీవదేహానికి నివాళులర్పించారు. సినీ ప్రముఖులు భారతీరాజా, విజయ్, దేవిశ్రీ ప్రసాద్, మనో తదితరులు బాలు భౌతిక కాయాన్ని కడసారి చూసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మనో బాలు పార్థీవదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. భారీగా తరలివస్తున్న అభిమానులను నియంత్రించేందుకు తామరైపాక్కంలో 500 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ పోలీసులతో వాహనాల రాకపోకలు నియంత్రిస్తున్నట్టు తిరువళ్లూరు ఎస్పీ తెలిపారు. కాసేపట్లో తామరైపాక్కం వ్యవసాయక్షేత్రంలోనే బాలు అత్యక్రియలు జరగనున్నాయి.



### డ్రగ్స్ ఎప్పుడూ ఉపయోగించలేదు : రకుల్ ప్రీత్ సింగ్



డ్రగ్స్ కేసులో హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ ను నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు ఇవాళ(శుక్రవారం) విచారించారు. దాదాపు నాలుగు గంటల సేపు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా కీలక విషయాలను ఆమె తెలిపినట్లు తెలుస్తోంది. రియా చక్రవర్తితో డ్రగ్ చాటింగ్ చేసినట్టు ఆమె ఒప్పుకున్నట్టు సమాచారం. అయితే.. తాను డ్రగ్స్ ఎప్పుడూ వాడలేదని తెలిపింది.డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తులతో కూడా తనకు సంబంధం లేదని చెప్పింది రకుల్.రకుల్ ప్రీత్ సింగ్ స్టేట్మెంట్ ను సిట్ అధికారులు రికార్డ్ చేశారనిఆమె స్టేట్మెంట్ ను విశ్లేషించి, కోర్టుకు సమర్పిస్తామన్నారు.

## కోవిడ్ 19 పరిస్థితి ఇలాగే వుంటే 20 లక్షల మంది మరణం



కరోనావైరస్ మొదట చైనాలో వెలుగు చూపింది. ఆ తర్వాత యూరప్ దేశాలకు పాకిన ఈ మహమ్మారి క్రమంగా ప్రపంచమంతా విస్తరించింది. ముఖ్యంగా యూరప్ లోని ఇటలీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, స్పెయిన్ దేశాలు ప్రాణాంతక వైరస్ ప్రభావంతో అతలాకుతలం అయ్యాయి. అయితే యూరప్ దేశాలలో కొన్నాళ్లుగా సద్దుమణిగినట్టే కనిపించిన కరోనా భూతం మళ్లీ జడలు విప్పడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది. స్పెయిన్, ఫ్రాన్స్, పోలెండ్ వంటి దేశాలలో కొత్త కేసులు వచ్చిన దరిమిలా అక్కడ లాక్‌డౌన్ ప్రకటించారు. బ్రిటన్, రష్యా దేశాలలోను ఆక్షలు అమలు చేస్తున్నారు. అవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దని రష్యన్లకు అక్కడి ప్రభుత్వం స్పపష్టం చేసింది. ఈ పరిస్థితులపై డబ్ల్యూహెచ్ఓ స్పందిస్తూ పరి స్థితి ఇలాగే కొనసాగితే 20 లక్షల మరణాలు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. కరోనా నియంత్రణకు సరైన చర్యలు తీసుకోపోతే మరింత వినాశనం తప్పదని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ మైఖేల్ రాన్ వివరించారు. గత ఆర్నెళ్లుగా ప్రపంచ దేశాలను కరోనా భూతం పట్టి పీడిస్తుండగా ఇప్పటివరకు 9.85 లక్షలు మంది మృత్యువాత పడ్డారు. 32.3 మిలియన్ల పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

## ఈ ఎలుక కెపాసిటీని మీరు అస్సలు నమ్మలేరు



కొన్ని వినేందుకు విచిత్రంగా అనిపిస్తుంటాయి. వీటిల్లో మరికొన్ని అంశాలు అయితే.. ఎంత చెప్పినా నమ్మలేనట్లుగా ఉంటాయి. తాజాగా ఆ కోవలోకే వస్తుంది ఇప్పుడు చెప్పే అంశం. సాధారణంగా ఎలుక పేరు విన్నంతనే ఎవరి ముఖంలో అయినా అసహనం తన్నుకొస్తుంది. పంటల్ని నాశనం చేయటమే కాదు.. ఇంట్లోకి ఒక్క ఎలుక ఎంట్రీ ఇస్తే చాలు.. ఇక ఆ ఇంటి పనైపోయినట్లే. అంతలా చిరాకు పెట్టిస్తాయి. వస్తువుల్ని నాశనం చేయటమే కాదు.. ఇంటిని గుల్ల చేసే విషయంలో వాటి తర్వాతే ఏమైనా. అలాంటి ఎలుకల్లో ఒక దాన్ని జాగ్రత్తగా పెంచటమే కాదు.. దానికి బాంబుల్ని పసిగట్టే టాలెంట్ ను అర్థమయ్యేలా నేర్పించటమే కాదు.. అలాంటి పని ఏ మాత్రం తేడా లేకుండా చేసేలా దాన్ని ట్రైన్ చేసిన ఉదంతం ఒకటి బయటకు వచ్చింది. కాంబోడియాకు చెందిన మగువా అనే ఎలుక ఒకటి ఇప్పుడు మనుషుల ప్రాణాల్ని కాపాడటంలో కీలకంగా వ్యవహరిస్తోంది. దానికి బాంబులు పసిగట్టే గుణాన్ని నేర్పించారు. దీంతో.. భూమిలో పాగి పెట్టిన ల్యాండ్ మైన్లను గుర్తించి హెచ్చరిస్తోంది. దీంతో.. పెద్ద ఎత్తున మనుషుల ప్రాణాల్ని ఈ ఎలుక కాపాడుతుంది. ఒపాపా అనే సంస్థ ఈ ఎలుకకు ఈ తరహా శిక్షణ ఇచ్చినట్లుగా చెబుతున్నారు. ఇదంతా విన్న తర్వాత ఎలుక అంటే అంతో ఇంతో సాఫ్ట్ కార్నర్ రావటం ఖాయం.

### పాఠకులకు విజ్ఞప్తి

www.vaartavali.com వెబ్‌సైట్‌లో వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.

### బీజేపీ జాతీయ నూతన కార్యవర్గం నియామకం
### పురంధేశ్వరి, డీకే అరుణలకు చోటు



**ఢిల్లీ:** జాతీయ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా. ఈ జాబితాలో మాజీ మంత్రి డీకే అరుణను జాతీయ ఉపాధ్యక్షురాలిగా, ఓబీసీ మోర్చా జాతీయాధ్యక్షుడిగా కె. లక్ష్మణ్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురంధేశ్వరిని, జాతీయ కార్యదర్శిగా సత్యకుమార్, బీజేపీ జాతీయ యువమోర్చా అధ్యక్షుడిగా కర్ణాటక యువ ఎంపీ తేజస్వీ సూర్యను నియమించారు. అయితేఈ జాతీయ కమిటీలో రాంమాధవ్, మురళీధర్‌రావులకు చోటు దక్కలేదు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురికే నడ్డా తన జట్టులో స్థానం కల్పించారు.

## ఏపీలో ఆన్‌లైన్ గేమింగ్ చట్టంలో ప్రభుత్వం సవరణలు

**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 26 :** ఏపీలో ఆన్‌లైన్ గేమింగ్ చట్టంలో ప్రభుత్వం సవరణలు చేసింది.. ఆర్డినెన్స్ జారీ చేసింది. ఆన్‌లైన్ రమ్మీ లాంటి జూద క్రీడలపై నిషేధం విధించింది. వాటిని ఎవరైనా ప్రోత్సహించినా, ఎక్కడైనా నిర్వహించినా, ఆడినా రెండేళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తారు. ఈ మేరకు చట్ట సవరణ చేసింది. ఆన్ లైన్ రమ్మీ, పోకర్ నిర్వహించే వారు మొదటిసారి పట్టుబడితే వారికి ఏడాది పాటు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. ఒకవేళ రెండో సారి కూడా పట్టుబడితే వారికి రెండేళ్ల జైలు, జరిమానా విధిస్తారు. అలాగే, ఆన్ లైన్లో జూదం ఆడేవారికి కూడా ఆరు నెలల శిక్ష పడుతుంది. కొందరు డబ్బు కోసం ఆన్ లైన్ పేకాట నిర్వహిస్తూ యువతను తప్పుదారి పట్టిస్తున్నారని.. ఇటీవల చాలామంది ఇలాగే డబ్బు పోగొట్టుకుంటున్నారని కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. దీంతో జూదాలపై నిషేధం విధించారు.




## వ్యభిచారం నేరం కాదు

వ్యభిచారం నేరమని ఏ చట్టంలోనూ లేదని, తమకు నచ్చిన వృత్తిని ఎంచుకునే హక్కు మహిళలకు ఉందని బాంబే హైకోర్టు వ్యాఖ్యానించింది. వారి అభీష్టానికి వ్యతిరేకంగా నిర్బంధం విధించడం సరికాదని పేర్కొంటూ, ముగ్గురు మహిళలకు విముక్తి కల్పించింది. ఈ మేరకు జస్టిస్ పృథ్వీరాజ్ చవాన్ మానవ అక్రమ రవాణా(నిరోధక) చట్టం గురించి గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు.అయితే అదే సమయంలో.. "ఒక మనిషిని మోసం చేసి, స్వప్రయోజనాల కోసం దోపిడీకి పాల్పడితే మాత్రం అది కచ్చితంగా శిక్షించదగ్గ నేరమే" అని స్పష్టం చేశారు. పిటిషనర్లు(బాధితులు) మేజర్లని, వారికి నచ్చిన చోట ఉంటారంటూ దిగువ కోర్టు ఉత్తర్వులు రద్దు చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ఎక్కడైనా నివసించే, నచ్చిన వృత్తిని చేపట్టే హక్కు ఉందని పేర్కొంటూ, తక్షణమే వారికి విముక్తి కల్పించాల్సిందిగా ఆదేశించారు.

## కేంద్రం నుంచి మరో ఆర్థిక ప్యాకేజీ

### దసరా పండుగకు ముందే ప్రకటన



**ఢిల్లీ:** కోవిడ్ 19 దెబ్బకి దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది. చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. దేశ జీడీపీ 23 శాతం తగ్గింది. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ నుంచి పీఎం గరీబ్ కల్యాణ్ యోజన వంటి ప్యాకేజీలు ప్రకటించింది. అయితే వీటి వల్ల పెద్దగా ఫలితాలు కనిపించలేదు. దీంతో ఇప్పుడు మోదీ సర్కార్ మరో ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించేందుకు రెడీ అవుతోంది. పండుగ సీజన్ ప్రారంభానికి ముందుగానే కేంద్ర ప్రభుత్వం ఈ ప్యాకేజీని ప్రకటించొచ్చనే అంచనాలున్నాయి. ఈసారి ప్రకటించబోయే ప్యాకేజీ గత రెండు ప్యాకేజీల కన్నా కీలకంగా ఉండే అవకాశముంది. రూ.35 వేల కోట్లతో ప్రోత్సాహక ప్యాకేజీని ప్రకటించొచ్చని ఈ విషయంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తి జాతీయ మీడియాకు తెలిపారు. ఉపాధి కల్పన, గ్రామీణ ప్రాంతాలు లక్ష్యంగా ఈసారి ఆర్థిక ప్యాకేజీ ఉండబోతోంది. కేంద్ర ప్రభుత్వం కొత్త ఆర్థిక ప్యాకేజీలో భాగంగా అర్బన్ జాబ్ స్కీమ్స్, రూరల్ జాబ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు, రైతులకు కొత్త స్కీమ్స్, నగదు బదిలీ వంటి కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. దసరా పండుగకు ముందుగానే ఆర్థిక ప్యాకేజీ ప్రకటన ఉండొచ్చు. అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికం ప్రతి కన్స్యూమర్ బేస్డ్ కంపెనీకి చాలా కీలకం. ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ తయారీ కంపెనీలకు ముఖ్యమైన కాలం. దీంతో ప్రభుత్వం కూడా ఈ త్రైమాసికంపై కన్నేసింది. డిమాండ్‌ను ఎలాగైనా పెంచాలని ప్రయత్నిస్తోంది. అందుకే కొత్త ప్యాకేజీని తీసుకువస్తోంది. దీని వల్ల ఆర్థిక వ్యవస్థ మళ్లీ గాడిలో పడొచ్చని అంచనా వేస్తోంది. ఇకపోతే కరోనా వల్ల నష్టపోయిన, ఉద్యోగాలు కోల్పోయిన వారికి ముందుగా టైర్ 3, టైర్ 4 పట్టణాల్లో కొత్త స్కీమ్స్‌ను ప్రకటించొచ్చు. తర్వాత వీటిని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించొచ్చు.

### విలేకరులు కావలెను

'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు చిత్తూరు, తిరుపతి, నగరి, మదనపల్లి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల ఇన్‌చార్జులుగా పనిచేయుటకు కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

**7032034001, 8500159006**

త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావెలెను.
యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.
bulusu333@gmail.com
మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు. 8500159006 నెంబరుకు సంప్రదించగలరు

YouTube

# జాతీయం-అంతర్జాతీయం

## ఒక్కరోజే 15లక్షల కొవిడ్ టెస్టులు!



**దిల్లీ:** భారత్‌లో కరోనా వైరస్ ఉద్ధృతి కొనసాగుతున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో కొవిడ్ నిర్ధారణ పరీక్షలు చేపడుతున్నారు. తాజాగా నిన్న ఒక్కరోజే రికార్డుస్థాయిలో 14 లక్షల 92వేల పరీక్షలు చేపట్టారు. ఒక్కరోజు వ్యవధిలో ఇన్ని టెస్టులు నిర్వహించడం ఇదే తొలిసారి. అయితే, నిన్న చేసిన పరీక్షల్లో 86, 052 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. దీంతో శుక్రవారం నాటికి దేశంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 58,18,570కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. వీరిలో గడిచిన 24గంటల్లో 81వేల మంది కరోనా రోగులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. దీంతో దేశంలో కరోనా నుంచి కోలుకున్న వారిసంఖ్య 47లక్షల 56వేలకు చేరింది. మరో 9లక్షల 70వేల క్రియాశీల కేసులు ఉన్నాయి. ఇక రోజువారీ పాజిటివ్ కేసుల సంఖ్య తగ్గుతున్నప్పటికీ, కరోనా సోకి మరణిస్తున్న వారిసంఖ్య క్రమంగా పెరుగుతోంది. నిత్యం దాదాపు 1100మందికిపైగా ప్రాణాలు కోల్పోతుండడం ఆందోళన కలిగిస్తోంది. నిన్న మరో 1141 మంది కరోనా రోగులు మరణించినట్లు ప్రభుత్వం పేర్కొంది. దీంతో ఇప్పటివరకు కరోనాతో మృతిచెందిన వారిసంఖ్య 92,290కు చేరింది.

## 16వేల ప్రార్థనా మందిరాలను ధ్వంసం చేసిన చైనా!

### బయటపెట్టిన ఆస్ట్రేలియా పరిశోధనా బృందం




**బీజింగ్:** చైనాలోని షిన్‌జియాంగ్ ప్రాంతంలో మైనారిటీలను నిర్బంధ క్యాంపుల్లో ఉంచుతూ మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతుందనే ఆరోపణలున్న విషయం తెలిసిందే. తాజాగా అక్కడ దాదాపు 16 వేల ముస్లిం ప్రార్థనా మందిరాలను కూల్చివేసినట్లు ఆస్ట్రేలియా నిపుణుల బృందం ఒకటి బయటపెట్టింది. షిన్‌జియాంగ్ ప్రావిన్సులోని వీగర్ తెగకు చెందిన ముస్లింలను నిర్బంధిస్తున్నట్లు చైనా ప్రభుత్వంపై ఇప్పటికే ఆరోపణలున్నాయి. అంతేకాకుండా వారి సంప్రదాయల నుంచి దూరం చేయాలనే లక్ష్యంతోనే ఇలా నిర్బంధానికి గురి చేస్తుందనే వాదన కూడా ఉంది. తాజాగా విడుదలైన నివేదిక దీన్ని బలపరుస్తోంది. ముఖ్యంగా షిన్‌జియాంగ్ ప్రాంతంలో దాదాపు 16 వేల ముస్లిం ప్రార్థనా మందిరాలను ధ్వంసం చేసినట్లు ఆస్ట్రేలియన్ స్ట్రాటెజిక్ పాలసీ ఇనిస్టిట్యూట్ (ఏఎస్‌పీఐ) నివేదించింది. శాటిలైట్ సాయంతో తీసిన ఫోటోల ఆధారంగా ఏఎస్‌పీఐ దీన్ని నిర్ధారించినట్లు పేర్కొంది. కేవలం గడిచిన మూడు సంవత్సరాల్లోనే దాదాపు 8500 ముస్లిం ప్రార్థనా మందిరాలను కూల్చివేసినట్లు తెలిపింది. అయితే, క్రిష్టియన్ చర్చీలు, బౌద్ధ ప్రార్థనా మందిరాలను ధ్వంసం చేసినట్లు ఎలాంటి ఆధారాలూ లేవని తమ పరిశోధనలో తేలినట్లు ఏఎస్‌పీఐ స్పష్టంచేసింది.వీగర్ తెగకు చెందిన మైనారిటీ ముస్లింలను నిర్బంధంలో పెట్టినట్లు వస్తున్న వార్తలను చైనా తొలుత ఖండించినప్పటికీ, తర్వాత అంగీకరించింది. కేవలం వారికి ప్రత్యేక విద్యను అందించేందుకే ఈ చర్యలు తీసుకున్నామని సమర్థించుకుంది. అయితే, దీనిపై అంతర్జాతీయంగా విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా ఇలాంటి బానిస, నిర్బంధ చర్యలను వెంటనే ఆపివేయాలని అమెరికా స్పష్టం చేసింది. అంతేకాకుండా ఆ ప్రాంతంలో తయారయ్యే వస్తువులను అమెరికాలో దిగుమతి చేసుకోకుండా ఆంక్షలు విధించింది. తాజాగా ఆస్ట్రేలియా కూడా ఈ విషయాన్ని తీవ్రంగానే పరిగణిస్తోంది. అయితే, షిన్‌జియాంగ్ ప్రాంతంలో మతస్వేచ్ఛకు ఎలాంటి అడ్డంకులూ లేవని చైనా సమర్థించుకోవడం కొసమెరుపు.

## ఒక్క డోసులో టీకా..ఆశాజనకంగా ఫలితాలు



**న్యూయార్క్:** ఒకే ఒక్క డోసుతో కొవిడ్-19 నుంచి రక్షణ కల్పించగల సామర్థ్యమున్న టీకాను అభివృద్ధి చేస్తున్న అమెరికాకు చెందిన జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థ మరో ముంద డుగేసింది. ఇప్పటికే ప్రభుత్వ అనుమతితో 1000 మంది వాలంటీర్లపై ఈ వ్యాక్సిన్‌ను ప్రయోగించగా ఉత్తమ ఫలితాలు వచ్చాయి. దీంతో బుధవారం మానవులపై తుది దశ ప్రయోగపరీక్షలు ప్రారంభం కాగా.. అందు లోనూ ఫలితాలు ఆశాజనకంగా వస్తున్నట్లు సంస్థ మధ్యంతర ఫలితాలను విడుదల చేసింది. ఈ ప్రయోగాల్లో భాగంగా అమెరికా, దక్షిణాఫ్రికా, అర్జెంటీనా, బ్రెజిల్, చిలీ, కొలంబియా, మెక్సికో, పెరూల్లో మొత్తం 60 వేల మంది వాలంటీర్ల పై ఈ వ్యాక్సిన్ ప్రయోగిస్తున్నారు. అయితే 65 ఏళ్లకు పైబడిన 15 మందికి మాత్రమే ఈ వ్యాక్సిన్ ఇస్తున్నారు. వాలంటీర్లలో వ్యాధి నిరోధక స్థాయిలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని సంస్థ వెల్లడించింది. చివరి దశ ప్రయోగాలు విజయవంతమైతే ఈ ఏడాది చివరిలోగానీ, వచ్చే ఏడాది ప్రారంభంలో వ్యాక్సిన్‌ను అందు బాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు జాన్సన్ అండ్ జాన్సన్ వెల్లడించింది. మొదటి ప్రయోగదశలో భాగంగా గత జులైలో తొలుత కోతులపై ఈ వ్యాక్సిన్‌ను ప్రయోగించారు. అయితే కరోనా వైరస్ ముప్పు అధికంగా ఉన్న వయస్సు మళ్లినవారిపై ఈ టీకా ప్రభావం చూపిస్తుందా? అన్ని రకాల వయస్సుల వారికి ఒకే డోస్ ఇవ్వడం వల్ల వ్యతిరేక ప్రభావా లేమైనా కనిపిస్తాయా? అనే అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి.

దీనిపై పూర్తి వివరాలు తెలియాలంటే చివరిదశ ప్రయోగ ఫలితాలు వచ్చేంత వరకు వేచిచూడాల్సిందేనని హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.బ్యారీ బ్లూమ్ మీడియాకు తెలిపారు. సాధారణంగా ఏదైనా టీకా మంచి ఫలితాలనివ్వాలంటే కనీసం రెండు డోసులను తీసుకోవాల్సి ఉంటుందని.. అందుకు భిన్నంగా ఒకే ఒక్క డోసుతో కరోనా నుంచి రక్షణ కల్పించేలా తమ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశామని జాన్సన్ అండ్ జాన్సన్ ప్రధాన శాస్త్రీయ అధికారి డాక్టర్ పాల్ స్టోఫెల్స్ గతంలో చెప్పిన విషయం తెలిసిందే.

## చైనా కుట్రతో పాక్ ఆయుధాల మోహరింపు



**జమ్మూ కశ్మీర్:** భారత్-చైనా సరిహద్దు ప్రతిష్టంభన కొనసాతున్న నేపథ్యంలో డ్రాగన్ దేశం దుందుడుకు చర్యలకు పాల్పడుతోంది. లద్దాఖ్ సరిహద్దు వద్ద భారత వ్యకతిరేక కార్యకాలాపాలు, అశాంతిని రెచ్చగొట్టడానికి పాకిస్తాన్‌తో పన్నాగం పన్నుతున్నట్లు ఇంటలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. జమ్మూ కశ్మీర్‌లో పెద్ద ఎత్తును ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పెలుడు పదార్థాలను మోహరించాలని చైనా పాకిస్తాన్‌కి ఆదేశించినట్లు తెలిపారు. జమ్మూకు పెద్ద ఎత్తును ఆయుధాలు తరలించాలనే ప్రణాళికను అమలు చేయాలని డ్రాగన్ దేశం పాక్‌కి సూచించిందని భారత ప్రభుత్వానికి ఇంటలిజెన్స్ వర్గాలు నివేదికలు అందించాయి. ఇటీవల భద్రతా ధళాలు స్వాధీనం చేసుకున్న ఆయుధాల ద్వారా భారత్‌లో హింస, ఆశాంతిని పెంచడానికి చైనా పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐకి ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆ ఆయుధాలపై చైనా దేశానికి సంబంధించిన గుర్తులు ఉన్నట్లు గుర్తించారు. భారత భద్రతా దళాలు ఏర్పాటు చేసిన చొరబాటు నిరోధక గ్రిడ్ కారణంగా కశ్మీర్ లోయలో పాకిస్తాన్ ఉగ్రవాదులు, ఆయుధాల మోహరింపు తగ్గిందని తెలిపారు. ఇంటలిజెన్స్ నివేదికలు వెలువడిన నేపథ్యంలో భారత భద్రతా దళాలు నియంత్రణ రేఖ వెంబడి చొరబాటు నిరోధక గ్రిడ్‌ను మరింత బలోపేతం చేశాయి. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ చీఫ్ రాకేశ్ అస్థానా, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ చీఫ్ ఏపీ మహేశ్వరి, భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించి గత పది రోజుల నుంచి చోటుచేసున్న పరిస్థితులను సమీక్షించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆర్మీ చీఫ్ ఎంఎం నారావణే ఆదేశించారు. రెండు రోజుల క్రితం జమ్మూ నుంచి దక్షిణ కాశ్మీర్‌కు కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అనుమానితులను భద్రతా దళాలు అరెస్టు చేశారు. వారి వద్ద చైనా గుర్తులు ఉన్న నోరిన్కో / ఈఎంఇఐ టైప్ 97 ఎన్ఎస్ఆర్ రైఫిల్, 190 రౌండ్లతో నాలుగు మ్యాగజైన్స్, 21 ఎ రౌండ్లు, మూడు గ్రెనేడ్లతో నాలుగు మ్యాగజైన్స్ కలిగిన ఏకే 47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో భారత భద్రతా బలగాలు సరిహద్దు వద్ద అప్రమత్తమైనట్టు తెలుస్తోంది.

## రైతుల ప్రయోజనం కోసమే సంస్కరణలు! మోదీ



**దిల్లీ:** వ్యవసాయ రంగంలో కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల ద్వారా రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి స్పష్టంచేశారు. ముఖ్యంగా, 86శాతం ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతుల, కార్మికుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వాలు, వారి వాగ్దానాలను గాలికి వదిలేశాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి రైతులకు, కులీలకు అబద్ధాలు చెబుతూనే ఉన్నారని.. తాజా సంస్కరణలపై ఇప్పుడు కూడా రైతులను కొందరు తప్పుదోవపట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పంటలకు కనీస మద్దతు ధర పెంచడంలో రికార్డు సృష్టించామని అన్నారు. భాజపా నాయకులతో జరిగిన వర్చువల్ సమావేశంలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.అంతేకాకుండా, తాజాగా తీసుకొచ్చిన కార్మిక చట్టాల వల్ల దాదాపు 50కోట్ల మంది సంఘటిత, అసంఘటిత కార్మికులకు సరైన సమయంలో వేతనాలు అందుతాయన్నారు. ఇప్పటివరకు కేవలం 30శాతం మంది కార్మికులు మాత్రమే కనీస వేతనాలు పొందేవారని.. ప్రస్తుతం అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులందరికీ ప్రయోజనాలు వర్తిస్తాయన్నారు.


## 24 గంటల్లో 85,362 కేసులు.. 1,089 మరణాలు



**దిల్లీ:** భారత్‌లో కరోనా కేసుల ఉద్ధృతి కొనసాగుతూనే ఉంది. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 13,41,535 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. కొత్తగా 85,362 కేసులు వెలుగులోకి వచ్చాయి. దీంతో దేశవ్యాప్తంగా మొత్తం కేసుల సంఖ్య 59,03,933కి చేరింది. వీరిలో 9,60,696 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా.. 48,49,585 మంది కోలుకొని ఇళ్లకు చేరుకున్నారు. ఇక కొత్తగా 1,089 మంది మహమ్మారికి బలయ్యారు. దీంతో ఇప్పటి వరకు కరోనా బారిన పడి మరణించిన వారి సంఖ్య 93,379కి పెరిగింది. ఇక దేశవ్యాప్తంగా రికవరీ రేటు 82.14 శాతంగా ఉండగా.. మరణాల రేటు 1.58 శాతంగా ఉంది.

## ఏడు దశాబ్దాల్లో పాక్ వెలగబెట్టిందిదే..!

### ఐరాస వేదికపై పాక్‌ను కడిగిపారేసిన భారత్



**న్యూయార్క్:** ఏడు దశాబ్దాల చరిత్రలో ఉగ్రవాదం, మైనారిటీలపై దాడులు, దొంగచాటు అణు వ్యాపారాలు తప్ప పాకిస్థాన్ వెలగబెట్టిందేమీ లేదని భారత్ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఐక్యరాజ్య సమితి వంటి అత్యున్నత స్థాయి అంతర్జాతీయ వేదికపై పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మన దేశ అంతర్గత విషయాలను ప్రస్తావించడంపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అదే వేదికగా పాక్ చరిత్రను బట్టబయలు చేసింది. ప్రధానిగా ఇమ్రాన్ వెలగబెట్టిన కార్యాల్ని ఎండగట్టింది. భారత్‌పై విషం చిమ్ముతూ.. అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ ఇప్పటికీ అనేకసార్లు భంగపడిన విషయం తెలిసిందే. కపట సానుభూతి ప్రదర్శించి భారత్‌కు వ్యతిరేకంగా మద్దతు కూడగట్టాలనుకుంటున్న ఇమ్రాన్ కుట్రలు ఇసుమంతైనా ఫలించట్లేదు. అయినా, పాక్ తన దుర్బుద్ధిని మార్చుకోవడం లేదు. తాజాగా జరుగుతున్న ఐరాస సర్వప్రతినిధి సభ 75వ వార్షిక సమావేశాల్లో ఇమ్రాన్‌ఖాన్ శుక్రవారం ప్రసంగించారు. భారత అంతర్గత విషయమైన కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. భారత్‌పై అసత్య ఆరోపణలు చేస్తూ ఐరాస వేదిక స్థాయిని దిగజార్చారు. ఆ సమయంలో అక్కడే ఉన్న భారత ప్రతినిధి మిజితో వినితో.. ఇమ్రాన్ ప్రసంగంపై నిరసన వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అనంతరం ఇమ్రాన్ ప్రసంగానికి బదులిచ్చే హక్కును వినియోగించుకొని పాకిస్థాన్ నిజస్వరూపాన్ని బహిర్గతం చేశారు. అవగాహనారాహిత్య వ్యాఖ్యలు చేసిన ఇమ్రాన్‌ను కడిగిపారేశారు. "75వ వార్షిక సమావేశం జరుపుకొంటున్న ఈ వేదిక నేడు అత్యంత దిగజారుడుతనాన్ని చూడాల్సి వచ్చింది. ద్వేషం, హింసను ప్రోత్సహిస్తున్న దేశాన్ని బహిష్కరించాలంటూ ఇమ్రాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి. ఆయన ప్రసంగం ఆసాంతం విస్తుగొల్పింది. ఇమ్రాన్ ఆయన గురించే చెప్పుకుంటున్నారా అనిపించింది. దేశం గురించి చెప్పుకోలేక, సాధించిన ఘనతలేవీ లేక, ప్రపంచానికి ఇవ్వడానికి ఎలాంటి సహేతుకమైన సందేశాలు లేక సతమవుతున్న వ్యక్తి(ఇమ్రాన్) అసహనాన్ని ఈరోజు ఈ సమావేశం చవిచూసింది. గత 70 సంవత్సరాల్లో ఉగ్రవాదం, మైనారిటీలపై దాడులు, దొంగచాటు అణు వ్యాపారాలు తప్ప పాక్ సాధించిందేమీ లేదు. ఐరాస నిషేధిత ఉగ్రవాదులకు పాక్ ప్రభుత్వం పింఛన్లు అందిస్తోంది. ఈరోజు ఈ సభలో ప్రసంగించిన నాయకుడే(ఇమ్రాన్) కరడుగట్టిన ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్‌ను అమరుడు అని సంబోధించారు. తమ సొంత ప్రజల్ని మట్టుబెట్టి దక్షిణాసియాకు మారణహోమాన్ని పరిచయం చేసిందీ ఇదే దేశం.

## హద్దు మీరితే కాల్పులే!



**దిల్లీ :** తూర్పు లద్దాఖ్‌లో భారత శిబిరాలను ఆక్రమించడానికి ప్రయత్నిస్తే తమ బలగాలు కాల్పులకూ వెనుకాడబోవని మన దేశం.. చైనాకు స్పష్టంచేసింది. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి ఇక కర్రలు, రాళ్లతో ఆటవిక పోరాటాలు ఉండబోవని తేల్చి చెప్పింది. పాంగాంగ్ సరస్సు వద్ద భారత్‌కు పట్టున్న దక్షిణ రేవు నుంచి బలగాల ఉపసంహరణ ప్రక్రియను మొదలుపెడదామన్న డ్రాగన్ ప్రతిపాదనను తిరస్కరించింది. ఉద్రిక్తత నెలకొన్న అన్ని ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ ప్రక్రియ సాగాల్సిందేనని స్పష్టంచేసినట్లు ప్రభుత్వ వర్గాలు శుక్రవారం తెలిపాయి. ఇటీవల జరిగిన సైనిక కోర్ కమాండర్ల స్థాయి చర్చల్లో ఈ అంశాలపై భారత్ తన వైఖరిని కుండబద్దలు కొట్టినట్లు వివరించాయి. భారత శిబిరాలను ఆక్రమించడానికి లేదా కర్రలు, శూలాలు తదితర ఆయుధాలతో సామూహిక దాడులకు చైనా ప్రయత్నిస్తే కాల్పులు జరపాలని మన బలగాలకు ఆదేశాలు అందాయి. ఇదే విషయాన్ని డ్రాగన్ సేనకు తెలియజేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. "సరిహద్దుల్లో బలగాల పరస్పర తోపులాటలను ఇక సహించబోమన్న సందేశాన్ని వారికి చేరవేశాం. ఆటవిక ఆయుధాల వినియోగమూ కుదరదని తేల్చి చెప్పాం" అని వివరించాయి. పాంగాంగ్ సరస్సు ఉత్తర, దక్షిణ రేవుల్లో ఇప్పటికే పలుమార్లు గాల్లోకి కాల్పులు జరుపుకొన్న ఘటనలు జరిగాయని గుర్తు చేశాయి. ఇందులో చిన్నపాటి ఆయుధాలను మాత్రమే ఉపయోగించారని, భారీ ఆయుధాలను ఇంకా క్రియాశీలం చేయలేదని తెలిపాయి. ఉద్రిక్తతలు నెలకొన్న ప్రాంతాల్లో భారత సైనికులకు.. అమెరికా నుంచి తాజాగా దిగుమతి చేసుకున్న అత్యాధునిక సిగ్ సావర్ తుపాకులను అందజేసినట్లు పేర్కొన్నాయి.

## ఇది ఫలిస్తే ఆఫీసుల్లో వైరస్‌ను కట్టిపడేయొచ్చు!




**మెల్‌బోర్న్:** ప్రపంచాన్ని తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్న కరోనా వైరస్‌ను కట్టడి చేయడంపై విస్తృత స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయి. మహమ్మారిని నిలువరించాలంటే ముందుగా దాన్ని గుర్తించడం అత్యంత కీలకం. ఎంత వేగంగా, కచ్చితత్వంతో గుర్తించగలిగితే అంతే వేగంగా కరోనా వ్యాప్తిని అరికట్టగలం. వైరస్ సోకిందో.. లేదో.. నిర్ధారించేందుకు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 'స్వాబ్ టెస్టింగ్' విధానాన్ని అవలంబిస్తున్నారు. ఈ పద్ధతిలో గొంతు లేదా ముక్కు లోపలి భాగం నుంచి నమూనాల్ని సేకరించి పరీక్షిస్తారు. ఈ ప్రక్రియలో ఫలితాలు రావడానికి కాస్త సమయం పడుతుంది. కొంత ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కూడా. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ పరీక్షా విధానాలపై దృష్టి సారించారు. అందులో ఒకటి లాలాజలం ద్వారా వైరస్‌ను నిర్ధారించడం. ఇప్పటికే ఈ విధానం సత్ఫలితాలిస్తున్నట్లు అమెరికన్ ఎఫ్‌డీఐ ధ్రువీకరించింది. అత్యవసర వినియోగం కింద అనుమతులు జారీ చేసింది. వైరస్ సోకే ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో దీన్ని అవలంబించేందుకు అంగీకరించింది.

## 'ఆత్మనిర్భర్ భారత్' మంచి ప్రయత్నం: ఐఎంఎఫ్



**వాషింగ్టన్:** భారతదేశ స్వయం సమృద్ధి సాధనకు 'ఆత్మ నిర్భర్ భారత్' పేరిట ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మంచి ప్రయత్నమంటూ అంతర్జాతీయ ద్రవ్యనిధి(ఐఎంఎఫ్) పేర్కొంది. దీనికి సంబంధించి ఆ సంస్థ ఉన్నతాధికారి గెర్రీ రైస్ మీడియాతో మాట్లాడారు. కరోనా మహమ్మారి విజృంభణ నేపథ్యంలో భారత ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ పేరిట ప్రకటించిన ప్యాకేజీ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇచ్చిందని, భారీ నష్టాలను తగ్గించిందని ప్రశంసించారు. "మేక్ ఫర్ ది వరల్డ్' లక్ష్యాన్ని సాధించేందుకు వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక ద్వారా ప్రపంచంతో అనుసంధానం చేసే విధానాలపై దృష్టిపెట్టాలి. మోదీ చెప్పినట్లుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ప్రముఖ పాత్ర పోషించాలంటే..ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని, పోటీతత్వాన్ని మెరుగుపరిచి, ఉత్తేజమైన విధానాలను అనుసరించడం చాలా అవసరం' అని రైస్ అభిప్రాయపడ్డారు. కాగా, ఆరోగ్య సంబంధిత స్థిరమైన లక్ష్యాలలో అధిక పనితీరును సాధించడానికి ఆరోగ్య రంగంలో పెట్టే వ్యయాన్ని క్రమంగా పెంచాల్సిన అవసరం ఉందని నీతి ఆయోగ్, ఆర్థిక మంత్రిత్వ శాఖతో కలిసి ఐఎంఎఫ్ చేసిన అధ్యయనం వెల్లడి చేస్తుందని రైస్ తెలిపారు. స్థిరమైన వృద్ధిని సాధించడానికి నిర్మాణాత్మక సంస్కరణల అవసరాన్ని గుర్తు చేశారు.

## దక్షిణ కొరియాకు సారీ చెప్పిన కిమ్



**సియోల్:** ఉభయ కొరియాల మధ్య ఉద్రిక్తతలను చల్లబరిచే అరుదైన పరిణామం చోటుచేసుకుంది. దక్షిణ కొరియా అధికారి ఒకరు సరిహద్దు సముద్ర జలాల్లో దారుణ హత్యకు గురైన ఘటనపై ఉత్తర కొరియా అధ్యక్షుడు క్షమాపణలు చెప్పారు. అధికారి మృతిపై ఉ.కొరియా అధ్యక్షుడు కిమ్ జంగ్ ఉన్ శుక్రవారం క్షమాపణ కోరారని, ఈ అనుకోని దురదృష్టకర సంఘటనకు ఆయన ఎంతో విచారం వ్యక్తం చేశారని ద.కొరియా అధికారులు ప్రకటించారు. ఇలా ఉ.కొరియా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడం అత్యంత అరుదైన పరిణామమని విశ్లేషకులు అంటున్నారు. ఉ.కొరియా పట్ల ద.కొరియాలో పెరుగుతున్న వ్యతిరేకతను చల్లబరిచేందుకు, ఈ ఘటనపై ద.కొరియా అధ్యక్షుడిపై పెరుగుతున్న విమర్శలు తగ్గించేందుకు కిమ్ క్షమాపణ కోరి ఉంటారని విశ్లేషిస్తున్నారు.

## అస్సాంలో రూ.5 కోట్ల డ్రగ్స్ పట్టివేత



**గౌహతి :** అస్సాంలో శుక్రవారం వేర్వేరు ప్రాంతాల్లో రూ.5 కోట్ల విలువైన హెరాయిన్, బ్రౌన్ షుగర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కర్బీ అంగ్‌లాంగ్ జిల్లాలో మణిపూర్ నుంచి వస్తున్న ఓ వాహనంలో సోదాలు జరపగా 75 ప్యాకెట్లలో యబా ట్యాబ్లెట్లు, 68 ప్యాకెట్లలో హెరాయిన్, బ్రౌన్ షుగర్ ఉన్నట్లు గుర్తించారు. అలాగే బార్‌పేట జిల్లాలో బైక్‌పై వెళున్న ఇద్దరు డ్రగ్ స్మగ్లర్లను అరెస్టు చేశారు. వారి వద్ద పెద్ద సంఖ్యలో బ్రౌన్ షుగరు పొట్లాలు లభించాయి.




## గాన గంధర్వునికి సిపిఐ, ఎపి ప్రజానాట్యమండలి ఘన నివాళి



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాట ఆగిపోయింది అనే వార్త కళారంగానికి లోటు పూడ్చలేనిదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ తీవ్రమైన దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. శనివారం ఉదయం అమర్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, విజయనగరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రంగరాజు స్వర్గీయ బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బుగత అశోక్ మాట్లాడుతూ సంగీత ప్రపంచాన్ని 50 ఏళ్ళుగా తన సుమధురమైన గాత్రంతో ఏలిన స్వర దిగ్గజం గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారు మరణం చాలా బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.జీవన్, సిపిఐ నియోజకవర్గ సమితి సభ్యులు అప్పురుబోతు జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.



అందరికీ ఎంతో ఇష్టమైన గాన గంధర్వుడు శ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారు ఇక లేరు అన్న మాట చాలా బాధాకరం. ఆయన ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. సంగీత ప్రియులకు ఆయన పాటల ద్వారా ఇచ్చిన సంతృప్తిని మరిచిపోలేము. అయిదు దశాబ్దాలుగా 40 వేల కు పైగా పాటలు పాడి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. శ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనసారా కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు జిల్లా తెలుగుదేశం పార్టీ తరపున మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

## ప్రశాంతంగా ముగిసిన సచివాలయ రాతపరీక్షలు

**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి జిల్లాలో ఈనెల 20వ తేదీ నుండి వారంరోజుల పాటు జరిగిన రాతపరీక్షలు శనివారంతో ముగిశాయి. చివరి రోజైన శనివారం ఉదయం గ్రామ మత్స్యశాఖ సహాయకుల పోస్టుల భర్తీకి నగరంలోని ఎం.ఆర్.ఆటానమస్ కళాశాలలో జరిగిన రాతపరీక్షకు 204 మంది హాజరు కావలసి వుండగా 133 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 71 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. 65.19శాతం హాజరు నమోదయ్యింది. మధ్యాహ్నం గ్రామ పశుసంవర్ధక శాఖ సహాయకుల పోస్టుల భర్తీకోసం నిర్వహించిన రాతపరీక్ష కూడా ఎం.ఆర్.ఆటానమస్ కళాశాల పరీక్ష కేంద్రంలోనే జరుగగా మొత్తం 294 మంది అభ్యర్థులకుగాను 268 మంది హాజరైనట్లు జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. టి.వెంకటేశ్వరరావు తెలిపారు. 26 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. 91.16 శాతం హాజరు నమోదైనట్లు పేర్కొన్నారు.

## నిర్భాగ్యులను ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యం



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** కరోనా విజృంభిస్తున్న వేళ,ఎందరో సేవా తత్పరులు తమ తమ సంఘాలు ద్వారా నిర్భాగ్యులకు సేవాలందిస్తున్నారు. అటువంటి సేవలందిస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యం అంటూ విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సత్యవోలు రాంబాబు (హైదరాబాద్)పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదలచేశారు .విజయనగరం జిల్లా కు చెందిన చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సత్తి అచ్చిరెడ్డి ఆధ్వర్యంలో చైల్డ్ రైట్స్ ప్రతినిధులు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో చేసిన పలు సేవకార్యక్రమాలును గుర్తిస్తూ కరోన వారియర్ ప్రత్యేక ప్రశంషా పత్రాన్ని మెయిల్ ద్వారా పంపించడం జరగగా ఈ రోజు విజయనగరం హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో జాతీయ మానవ హక్కుల పాలక సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు మారం బాల బ్రహ్మరెడ్డి,విశ్వగురు జిల్లా కన్వీనర్ కంది గౌరీశంకర్ చేతులు మీదుగా తీసుకోవడం జరిగింది. ఈసందర్భంగా చైల్డ్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు సత్తి అచ్చిరెడ్డి మాట్లాడుతూ కరోనా లాక్ డౌన్ లో ఆహార పొట్లాలు, మాస్క్ లు,సానీటైజర్లు పేదవారికి ,వలస కూలీలు కు 108 రోజుల పాటు చేసిన సేవలు కు నిజమైన గుర్తింపు ఇచ్చి అంతర్జాతీయ పురస్కారం ఇచ్చిన విశ్వగురు ప్రతినిధులు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. డాక్టర్ అచ్చిరెడ్డి కు అవార్డు రావడం తో పలు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు అభినందించడం జరిగింది ఈకార్యక్రమంలో చైల్డ్ రైట్స్ ప్రతినిధి బొబ్బాది వినోద్, రమణా రెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు ఉపయోగపడే పరిశోధనలు చేపట్టాలి

### వ్యవసాయ శాఖ కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్



**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** జిల్లాలోని రైతులకు ఉపయోగపడే పరిశోధనలను శాస్త్రవేత్తలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్ శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శనివారం ఉదయం రాగోలులోని వ్యవసాయ పరిశోధన క్షేత్రంతో పాటు పలు మండలాల్లోని పంటల స్థితిగతులను సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ భూములకు అనువైన వరి పంటలను రైతులకు సూచించాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకొని అధిక దిగుబడులను ఇచ్చే పంటలపై దృష్టిని సారించాలని చెప్పారు. చీడపీడలను తట్టుకునే వరి వంగడాలను రైతులు వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రైతులు మరియు మిల్లర్లస్థాయిలో ఆమోద యోగ్యమైన వరి రకాలు రైతులు పండించుకునేలా చూడాలని సూచించారు. అనంతరం ఉల్లికోడు, సుడిదోమపై పరిశోధన క్షేత్రాలను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్, వ్యవసాయ పరిశోధన అధికారి పి.వి.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్, డా. యస్.వి.యస్.నేతాజీ, శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు పేషీ ఖరారు

**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి మరియు మత్స్యశాఖ మాత్యులు లిడాక్టర్ సీదిరి అప్పలరాజులి గారికి లిఓ.యస్.డిలి (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా ప్రముఖ సైంటిస్ట్, ప్రస్తుతం గుంటూరు జిల్లా డి.ఆర్.డి.ఏ పీ.డీ గా పనిచేస్తున్న ప్రొఫెసర్ లిడా, యం. యుగంధర్ కుమార్‌లి మరియు యం.బి.ఏ విద్యాభ్యాసం చేసి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారి రాజకీయ అరంగేట్రం నుండి ఆయన వెన్నంటే ఉన్న లికొర్రాయి శ్రీకాంత్‌లి ను లివ్యక్తిగత సహాయకునిగాలి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.






విజయనగరం జిల్లా ఎస్పీ బి. రాజకుమారి, ఐపీఎస్ ఆదేశాలతో ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీ రావు ఆధ్వర్యంలో సెప్టెంబరు 26న చిన మేరంగి పోలీసులు ఒక ఆటోలో తరలిస్తున్న 440 లీటర్ల నాటు సారాను, ఆటోను స్వాధీన పరచుకుని, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు.

– వార్తావళి, సాలూరు



విజయనగరం జిల్లా, సాలూరు మండలంలో గిరిజన విశ్వ విద్యా లయం నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని సందర్శించిన హైయర్ ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ప్రత్యేక ప్రిన్సిపాల్ సెక్రెటరీ సతీష్ చంద్ర, ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షమశాఖా మంత్రి పాముల పుష్ప శ్రీవాణి, జిల్లా కలెక్టర్ హరి జవహర్ లాల్,సాలూరు, పార్వతీపురం,బొబ్బిలి శాసన సభ్యులు, సెంట్రల్ యూనవర్సిటీలో ప్రొఫి. సర్రజు,ఆంధ్ర ప్రదేశ్ ట్రైబల్ సెంట్రల్ యూనవర్సిటీ, వైస్ చాన్సలర్ టి.వి.కట్టమని, ఐ.టి.డి. ఏ ప్రాజెక్టు అధికారి ఆర్.కూర్మనాథ్, పార్వతీపురం సబ్ కలెక్టర్ విధెహ ఖరె తదితరులు పాల్గొన్నారు.

– వార్తావళి, ఎస్‌కోట



ఎచ్చెర్ల నియోజకవర్గం కొయ్యాం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలని, డిమాండ్ చేసిన విహెచ్‌పి నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తూ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీమతి రెడ్డి పావని ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలోని బిజెపి నాయకులు సూర్యనారాయణ. ఎన్ ఇ ఆర్ తదితరులు

– వార్తావళి, ఎచ్చెర్ల



రింగ్ రోడ్ శ్రీకళ్యాణవేంకటేశ్వర స్వామివారి గరుడ వాహన సేవ వైభవంగా జరిగింది.రాత్రి ఆలయ అర్చకులు పీసపాటిసంపత్ కుమారాచార్యులు ఆధ్వర్యంలోపండిత సదస్సు నిర్వహించారు. శ్రీశ్రీనివాస సేవాసంఘం కార్యదర్శి చెరుకూరి శ్రీధర్తోపాటు సభ్యులు పండిత సత్కారాలు చేసారు.

– వార్తావళి, ఎచ్చెర్ల

## రాష్ట్రంలో కొత్తగా మద్యం మాల్స్

**విజయవాడ, వార్తావళి, సెప్టెంబర్ 26 :** రాష్ట్రంలో కొత్తగా మద్యం మాల్స్ రానున్నాయి. వాక్ ఇన్ షాప్స్ పేరిట వీటిని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో 50-100 వరకు ఇలాంటి మాల్స్‌ను ప్రధాన నగరాలు, జిల్లా కేంద్రాలు, ముఖ్య పట్టణాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. ఏపీ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్‌బీసీఎల్) వీటిని నిర్వహిస్తుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం 2020-21కి నూతన మద్యం విధానాన్ని ప్రకటించింది. ఈ ఏడాది అక్టోబరు 1 నుంచి 2021 సెప్టెంబరు 30 వరకూ ఈ విధానం అమల్లో ఉంటుంది.ఈ వాక్ ఇన్ షాప్స్‌లో అన్ని బ్రాండ్లూ ఉంచాలని ఏపీఎస్‌బీసీఎల్ ఆలోచన చేస్తోంది.



## డైట్ పరీక్షలు వాయిదా: డి.ఇ.ఓ చంద్రకళ

**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** ఈ నెల 28వ తేదీ నుండి జరగవలసిన డైట్ పరీక్షలు వాయిదాపడినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.చంద్రకళ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2018-20 సంవత్సరం వారికి గతంలో పరీక్ష వ్రాసి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రథమ సంవత్సరం పరీక్షలు ఈ నెల 28 నుండి అక్టోబర్ 5 వరకు జరగవలసి ఉంది. కరోనా నేపథ్యంలో పరీక్షలు వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు మళ్ళీ ఎప్పుడు జరిగేది తెలియజేయడం జరుగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

## విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ పోస్టులకు 68 శాతం హాజరు

**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ పోస్టు ప్రవేశ పరీక్షలకు 68 శాతం అభ్యర్థులు హాజరయినట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. జిల్లాలో శనివారం ఉదయం విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ పోస్టు ప్రవేశ పరీక్షలు రెండు కేంద్రాలలో జరిగాయి. 314 మంది అభ్యర్థులకు గాను 213 మంది అభ్యర్థులు హాజరైనారని 101 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. 68 శాతం హాజరయి నారని, పరీక్షలు వ్రాసిన వారిలో కరోనా పేషెంట్లు ఎవ్వరూ లేరని కలెక్టర్ తెలిపారు.

## కౌన్సిలింగ్ రూమ్స్‌ను ప్రారంభించిన జిల్లా జడ్జి జి. గోపి



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** జువైనల్ వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్త ధర్మపురి లో ఈరోజు బాలల న్యాయ మండలి,బాలల సంక్షేమ సమితి ప్రాంగణంలో కౌన్సిలింగ్ రూమ్స్ ను మరియు జాతిపిత గాంధీజీ విగ్రహాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జడ్జి గారు జిల్లా న్యాయమూర్తి జి గోపి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి జి.గోపి గారు మాట్లాడుతూ బాలల కోసం పనిచేస్తున్న బాలల న్యాయ మండలి మరియు బాలల సంక్షేమ సమితి ఆవరణలో కౌన్సిలింగ్ రూమ్స్ ఆవిష్కరించడం బాలల హక్కులను కాపాడటమే అని అన్నారు.చట్టం తో విభేదించిన పిల్లలు ,రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలు బాల హాజరైనప్పుడు వారిని శిక్షించడం మాత్రమే కాకుండా కౌన్సిలింగ్ ద్వారా వారి యొక్క నేర ప్రవృత్తిని మార్చి సమాజంలో మంచి పౌరులుగా తీర్చి దిద్దడానికి కౌన్సిలింగ్ రూమ్స్ దోహదం చేస్తాయని తెలిపారు. పిల్లల పరివర్తనే ధ్యేయంగా బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయ మండలి వారు పనిచేయాలని సూచించారు .ఈ సందర్భంగా కౌన్సిలింగ్ రూమ్స్ నిర్మాణానికి సహకరించిన చైల్డ్ ఇన్ పాక్ ఇంటర్నేషనల్ సహకారంతో స్థానిక హెల్పింగ్ హ్యాండ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి రాజవర్మ గారిని అభినందించారు.బాల సంక్షేమాన్ని కాపాడడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి మరియు సబ్ జడ్జి వి.లక్ష్మిరాజ్యం గారు, బాలల న్యాయ మండలి ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ బి.శిరీష గారు,బాలల సంక్షేమ సమితి చైర్మన్ వి.లక్ష్మణ్ రావు సభ్యులు పి.చిట్టిబాబు వరలక్ష్మి, పట్నాయక్,బాలల న్యాయ మండలి సభ్యులు కరణం జనార్ధన్, మాజీ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు కేసులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు. జువైనల్ వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీస్ డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్ పి. బాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది.

## భీమసింగి కార్మికుల ఆకలి కేకలు పట్టించుకోండి: భీశెట్టి

### సుగర్స్ ఛైర్మన్, జేసీ కిషోర్ కుమార్‌కి వినతి



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** విజయనగరం జిల్లాలో ఎంతో కీలకమైన సహకార చక్కెర కర్మాగారం భీమసింగి కార్మికులు,ఉద్యోగుల కుటుంబాలు గడచిన ఏడూ నెలలుగా జీతాలు లేక ఆకలితో ఉన్నా ఎవ్వరూ పట్టించుకోకుండా ఉండడం మంచిది కాదని ఫ్యాక్టరీ ఛైర్మన్ గా జేసీ కిషోర్ కుమార్ చొరవ తీసుకోవాలని కోరినట్టు లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి తెలిపారు,శనివారం ఫ్యాక్టరీ ఛైర్మన్ జిల్లా జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్ ని కలసిన అనంతరం భీమసింగి ఫ్యాక్టరీ వద్ద విలేకరులతో మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులు జేసీకి తెలిపామని, కరోనా కాలంలో ఎక్కడా పనులు లేక కర్మాగారంలో ఉపాదిలేక, బకాయిలుపడ్డ జీతాలు అందకపోతే కుటుంబాలతో ఎలా జీవిస్తారని జేసీని ప్రశ్నించామని కర్మాగారం ఈ సంవత్సరం గానుగా అడదని ఆధునికరణ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని లోక్‌సత్తాపార్టీ నుండి మద్దతు పలికామని కార్మికులకి బకాయిలు చెల్లింపులు చెయ్యకుండా వారి కుటుంబాలను రోడ్లు పైకి నెట్టేయడం సరికాదని భీశెట్టి ఆవేదన చెందారు.

## 28, 29 తేదీలలో రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు పర్యటన

**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు డా. పి. అనిల్ కుమార్ ఈనెల 28వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఆముదాలవలస నుంచి బయలుదేరి 6.30 గంటలకు విజయనగరం వస్తారు. రాత్రి మకాం చేస్తారు. 29వ తేది ఉదయం 7 గంటలకు విజయనగరం నుండి బయలుదేరి 9.30 గంటలకు జంజావతి ప్రాజెక్టుకు వెళ్లి తనిఖీ చేస్తారు. 10 గంటలకు అచ్చట నుండి బయలుదేరి 11 గంటలకు తోటపల్లి వెళ్లి తనిఖీ చేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు అచ్చట నుండి బయలుదేరి 12.30 గంటలకు పార్వతీపురం వస్తారు. 2 గంటలకు పార్వతీపురం నుండి బయలుదేరి 3.30 గంటలకు తారకరామ తీర్దసాగర్ ప్రాజక్టుకు వెళ్లి తనిఖీ చేస్తారు. 4 గంటలకు అచ్చట నుండి బయలుదేరి విజయనగరం వస్తారు. 4.45 ని.లకు విజయనగరంలో సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. 5.45 ని.లకు విజయనగరం నుండి బయలుదేరి విశాఖపట్నం వెళతారు.

## వంశధార సైడ్ వియ్యర్ కాలువ పనులు పరిశీలించనున్న అమాత్యులు




**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** భామిని మండలం బత్తిలి కాట్రగడ వద్ద నిర్మించిన వంశధార సైడ్ వియ్యర్ పనులను పరిశీలించడానికి ఈ నెల 28 సోమవారం నాడు జిల్లా కు చెందిన ఎమ్మెల్యే లు ,మంత్రులు, సభాపతి తదితర నేతలు రానున్నారని ఆ పార్టీ మండల కన్వీనర్ టి సంహాచలం తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కు పలు సూచనలు చేశారు.స్థానిక శాసనసభ్యురాలు శ్రీమతి విశ్వాసరాయి కళావతి గారు మరియు మన డీసీసీబీ చైర్మన్ శ్రీ పాలవలస విక్రాంత్ బాబు గారి ఆధ్వర్యంలో వంశధార సైడ్ వియర్ పనులు పర్యవేక్షణ నిమిత్తం, మన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మాత్యులు శ్రీ అనిల్ కుమార్ యాదవ్ గారు, పౌరసరఫరాల శాఖ మాత్యుల శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(కొడాలి నాని)గారు,మన రాష్ట్ర సభాపతి శ్రీ తమ్మినేని సీతారాం గారు, మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖ మాత్యులు శ్రీ ధర్మాన కృష్ణదాస్ గారు, మత్స్య,పశుసంవర్ధక శాఖ మాత్యుల శ్రీ సీదిరి అప్పలరాజు గారు,సిక్కోలు ముద్దుబిడ్డ మన అందరి అభిమాని శ్రీకాకుళం శాసనసభ్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావు గారు,అలాగే మన జిల్లా శాసన సభ్యులందరూ విచ్చేయనున్నారు.కనుక నాయకులు కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు వారి గ్రామాల్లో ప్రధాన రహదారి ఏబి రోడ్ సెంటర్ వద్దకు వచ్చి మాస్కులు ధరించి,సామాజిక దూరం పాటిస్తూ కార్యకర్తలు పాల్గొనాలని భామిని మండల కన్వీనర్ తోట సింహాచలం కోరారు.

## లాక్ డౌన్ పాక్షికంగా సడలింపు

### చేపలు, మాంసాహార దుకాణాలు, మార్కెట్లకు అనుమతి లేదు

**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** ఆదివారం పాలిసెట్ పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా శ్రీకాకుళం పట్టణంలో లాక్ డౌన్ పాక్షికంగా సడలింపు ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జె నివాస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాకుళం పట్టణంలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ఆదివారం రోజున కూడా లాక్ డౌన్ విధించిన సంగతి తెలిసిందే. అయితే ఆదివారం పోటీ పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా అధిక సంఖ్యలో అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. అభ్యర్థులకు ఆహార పానీయాలు, పరీక్షలకు సంబంధించిన పరికరాలు అవసరమయ్యే అవకాశం ఉందని, వాటికి ఇబ్బందులు తలెత్తకుండా లాక్ డౌన్ కు సడలింపు ఇచ్చామన్నారు. అభ్యర్థులు దేనికి ఇబ్బందులకు గురి కారాదని ప్రశాంతంగా పరీక్షలు రాసి సంతోషంగా వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. పాక్షికంగా సడలింపు ఇచ్చినప్పటికీ చేపలు, మాంసాహారానికి సంబంధించిన దుకాణాలు, మార్కెట్లకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. హొటళ్లు, ఇతర దుకాణాలు అనుమతించటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

# సంపాదకీయం

## రుణ ప్యాకేజీ

ఎగుమతులను ఇతోధికంగా పెంచి, భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో మరింత విస్తృతంగా ఏకీకరించాలన్న అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సలహాను ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తిరస్కరించాలి. దేశీయ పరిశ్రమల సంరక్షణ విధానాలను అనుసరించడమే స్థూల దేశీయోత్పత్తి పెరుగుదల, ఇతర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అన్ని విధాల శ్రేయస్కరం. ఆర్థిక గణాంకాలు ఇనప గుగ్గిళ్ళ మాదిరిగా ఉండడం కద్దు. మన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) తాజా గణాంకాలు ఇందుకు భిన్నమేమీ కాదు. ప్రభుత్వ సమాచారం ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2020-21) మొదటి త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 23.9 శాతం తగ్గిపోయింది. వాస్తవ తగ్గుదల కంటే ఈ గణాంకం తక్కువగా ఉందని నేను భావిస్తున్నాను. ఆర్థికవ్యవస్థ మొత్తంగా సజావుగా లేకపోయినప్పటికీ వ్యవసాయరంగంలో 3.4 శాతం పెరుగుదలకు ఆస్కారమున్నదని ప్రభుత్వం అంచనా వేసింది. వ్యవసాయరంగంలో ఎలాంటి అభివృద్ధికైనా అవకాశమున్నదని నేను భావించడం లేదు. ధరల పతనమే నా అంచనాకు ప్రాతిపదిక. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎమ్.ఎస్.ఎమ్.ఈ) పరిశ్రమల పరిస్థితి మెరుగ్గా లేదు. 2020 మార్చిలో బ్యాంకులు ఈ పరిశ్రమలకు కల్పించిన మొత్తం పరపతి సదుపాయం రూ.11.49 లక్షల కోట్లు. ఏప్రిల్, మే నెలల్లో ఈ రుణాల జారీ తగ్గిపోయింది. జూన్‌లో పరిస్థితి కొంచెం మెరుగయింది. ఆ నెలలో రూ.11.32 లక్షల కోట్ల మేరకు ఎమ్ఎస్ఎమ్ఈలకు బ్యాంకులు రుణసహాయమందించాయి. గమనార్హమైన విషయమేమిటంటే ఈ పరిశ్రమలకు ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల రుణ ప్యాకేజీని ప్రకటించినప్పటికీ, జూన్‌లో వాటికి అందిన రుణ సహాయం గత మార్చిలో కంటే తక్కువ. రుణ ప్యాకేజీ ప్రకటించక ముందు ఇచ్చిన రుణాలనే రుణ ప్యాకేజీ కింద ఇచ్చిన రుణాలుగా బ్యాంకులు చూపుతున్నాయి మరి. 2020 మార్చి - జూన్ నెలల మధ్య వాహనాల కొనుగోలుకు మంజూరు చేసిన రుణాల్లో కేవలం 0.5 శాతం మాత్రమే తగ్గుదల నమోదయినట్టు రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వానికి దీన్నొక సూచకంగా పరిగణించడానికి వీలు లేదు. వాహనాల కొనుగోళ్ళు తగ్గకపోవడానికి కారణమేమిటి? లోకల్, మెట్రో రైళ్ళు, బస్ సర్వీసులను నిలిపివేయడం వల్ల చాలామంది ప్రైవేట్ వాహనాలను కొనుగోలు చేసుకోవడం జరిగిందని నేను భావిస్తున్నాను. ఈ అనివార్య పరిస్థితి మరెంతో కాలం ఉండదు గనుక వాహనాల కొనుగోళ్ళు తప్పక తగ్గిపోతాయి. స్థిరాస్థుల రంగంలో కూడా ఇదే విధమైన పరిస్థితి ఉంది. ఈ రంగానికి మంజూరు చేసిన రుణాల్లో కేవలం 0.7శాతం తగ్గుదల మాత్రమే కన్పించింది. అయితే డిమాండ్ తగ్గిపోవడంతో పలువురు బిల్డర్లు తీవ్ర సమస్యలపాలయ్యారు. తమ సమస్యలను అధిగమించేందుకు వారు రుణాలు తీసుకున్నారు. శస్త్ర చికిత్సకు వేచిఉన్న వ్యక్తికి ఆక్సిజన్ ఇవ్వడం లాంటిదే ఈ రుణాల వ్యవహారం కూడా. మొత్తంగా చూస్తే పరిస్థితి చాలా విషమంగా ఉంది. ఈ విపత్కర పరిస్థితిని అధిగమించడం ఎలా? భారత ప్రభుత్వానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఒక సూచన చేసింది. ఎగుమతులను ఇతోధికంగా పెంచి, భారత ఆర్థికవ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో మరింత విస్తృతంగా ఏకీకరించడమే మార్గాంతరమన్నది ఆ సూచన సారాంశం. గత ఆరు సంవత్సరాలుగా మనం చేస్తుంది కూడా ఇదే కాదూ? మన ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో ఏకీకృతం చేస్తూ వస్తున్నాం. అయినా మన స్థూల దేశీయోత్పత్తి ఏటికేడాది, ముఖ్యంగా గత నాలుగేళ్ళుగా తగ్గిపోతూ వస్తోంది. మన ఆర్థికవ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో మరింతగా అనుసంధానం చేసే విషయమై మనం తప్పక పునరాలోచించాలి. దేశ ఆర్థికవ్యవస్థలో పెనుమార్పులకు కారణమైన ప్రపంచీకరణ విధానాలు ఇప్పుడు మనకు ప్రతికూలంగా పరిణమించాయి. మన వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తమ డబ్బును చైనా లాంటి దేశాలకు తీసుకువెళుతున్నారు. చైనాలో వారి పరిశ్రమలు పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నా అదేమని అడిగే చట్టాలు లేవు. కార్మిక చట్టాలనేవి దాదాపుగా లేవు. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి తక్కువేమీ కాదు. అయితే వారి వ్యాపార ప్రయోజనాలకు ఆ అవినీతి ఆటంకం కాబోదు. పైగా 'వ్యాపార సౌలభ్యానికి' దోహదం చేస్తుంది. బహుళజాతి కార్పొరేట్ కంపెనీలతో పాటు మన వ్యాపారసంస్థలు కూడా చైనాలో వస్తూత్పత్తులు చేస్తున్నాయి. ఆ వస్తువులను మన దేశానికి దిగుమతి చేస్తున్నాయి. ఇది ఆ వ్యాపార సంస్థలకు విశేషంగా లాభదాయకం. అయితే ఒక కఠోర వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. చైనా నుంచి దిగుమతవుతున్న చౌక వస్తువుల మూలంగా మన దేశీయ పరిశ్రమలు మూతపడుతున్నాయి. మన కార్మికులు ఉద్యోగాలను కోల్పోతున్నారు. దేశీయ పరిశ్రమలు మూతపడడం వల్ల ప్రభుత్వానికి గణనీయంగా ఆదాయం తగ్గిపోతోంది. చైనా నుంచి ఎదురవుతున్న పోటీని ఎలా అధిగమించాలి? దిగుమతి సుంకాలను గణనీయంగా పెంచి వేయడమే పరిష్కారం. సుంకాల పెరుగుదలతో భారతీయ వ్యాపారులు, బహుళజాతిసంస్థలు తాము చైనాలో ఉత్పత్తి చేసిన వస్తువులను భారత్‌కు దిగుమతి చేయలేవు. ఉదాహరణకు ప్రభుత్వ ఉజ్వల పథకం కింద ఐదు కోట్ల లెడ్ బల్బుల సరఫరాకు సంబంధించిన కాంట్రాక్ట్‌ను ఫిలిప్స్ ఇండియా కంపెనీ సాధించుకుంది. చైనాలో ఉత్పత్తి చేసిన బల్బులను ఆ కంపెనీ సరఫరా చేసింది. దిగుమతి సుంకాలు అధికస్థాయిలో ఉన్నట్టయితే ఆ బల్బులను భారత్‌లో తయారుచేయడమే ఫిలిప్స్ కంపెనీకి లాభదాయకంగా ఉండేది. ఇదే విధంగా సకల ఉత్పత్తుల మీద దిగుమతి సుంకాలను గణనీయంగా పెంచాలి. అలా పెంచితే ఆ వస్తువులను భారత్‌లో దేశీయ మార్కెట్ కోసం ఉత్పత్తి చేయడమే వ్యాపార సంస్థలకు లాభదాయకమవుతుంది. ప్రభుత్వమూ, ప్రజలూ లబ్ధి పొందుతారు. ఇటువంటి విధానాలతోనే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పలు అమెరికన్ కంపెనీలు చైనా నుంచి స్వదేశానికి తిరిగివచ్చేలా చేశారు. మన ప్రభుత్వం కూడా దిగుమతి సుంకాలను పెంచితే చైనాలో ఉత్పత్తి కార్యకలాపాలు సాగిస్తున్న భారతీయ సంస్థలు తప్పక స్వదేశానికి తిరిగివస్తాయి. వ్యాపార, పారిశ్రామిక సంస్థల పెరుగుదలతో ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. ఉద్యోగాల సృష్టితో ప్రజల ఆదాయాలు పెరుగుతాయి. ఆదాయాల పెరుగుదలతో మార్కెట్లో డిమాండ్ పెరుగుతుంది. వ్యాపారసంస్థలు మరింతగా మదుపు చేసేందుకు ప్రోత్సాహకర పరిస్థితులు నెలకొంటాయి. ఆర్థిక వ్యవస్థ సర్వతో ముఖంగా అభివృద్ధి చెందేందుకు దోహదం జరుగుతుంది. ప్రభుత్వం ముందు రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి.

## సెప్టెంబర్ 27 సంఘసంస్కర్త రాజా రామ్మోహన్‌రాయ్ వర్ధంతి

1833 : ప్రముఖ సంఘసంస్కర్త రాజా రామ్మోహన్ రాయ్ మరణం (జ.1772).

1907 : స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు సర్దార్ భగత్ సింగ్ జననం (మ.1931).

1915 : నిరంకుశ నిజాం వ్యతిరేక మరియు తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ జననం (మ.2012).

1933 : దక్షిణ భారతదేశానికి చెందిన సుప్రసిద్ధ హాస్యనటుడు మరియు రంగస్థల నటుడు నగేష్ జననం (మ.2009).

1953 : హిందూ ఆధ్యాత్మిక నేత మరియు బోధకురాలు మాతా అమృతానందమయి జననం.

1980 : ప్రపంచ పర్యాటక దినం.


1981 : న్యూజిలాండ్ కు చెందిన ఒక అంతర్జాతీయ క్రికెటర్ బ్రెండన్ మెక్‌కలమ్ జననం.

1997 : గాంధేయవాది, మాజీ రాష్ట్రమంత్రి మండలి వెంకటకృష్ణారావు మరణం (జ.1926).

2001 : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి మరణం (జ.1920).

2008 : భారతీయ నేపథ్య గాయకుడు మహేంద్ర కపూర్ మరణం (జ.1934)

రాజా రామ్మోహన్ రాయ్ (మే 22, 1772 - సెప్టెంబరు 27, 1833) బ్రహ్మ సమాజ్, భారతదేశములో మొదటి సామాజిక-మత సంస్కరణ ఉద్యమాలను ప్రారంభించాడు. అతని విశేషమైన ప్రభావము రాజకీయ, ప్రభుత్వ నిర్వహణ, విద్యా రంగముల లోనే కాకుండా హిందూ మతము పైన కూడా కనపడుతున్నది. ఇతడు గొప్ప సంఘసంస్కర్త. బ్రిటిష్ ఇండియా కాలంలో అప్పటి ప్రముఖ సాంఘిక దురాచారమైన సతీసహగమనాన్ని రూపుమాపడానికి చాలా కృషిచేశాడు.



వితంతు పునర్వివాహానికి కూడా మద్దతు పలికినాడు. స్త్రీవిద్యకై పాటుపడ్డాడు. బ్రహ్మసమాజాన్ని స్థాపించాడు. ఆంగ్ల విద్యకు అనుకూలంగా ఉండి, దేశంలో ఆంగ్ల విద్యావిధానానికి కృషిచేశాడు. 1828లో ఇంగ్లాండుకు వెళ్ళక ముందు ద్వారకా నాథ టాగూర్తో కలసి బ్రహ్మసమాజ్‌ను ప్రారంభించెను. బ్రహ్మసమాజ్ ఒక ముఖ్యమైన ఆధాత్మిక, మత సంస్కరణ ఉద్యమముగా మారి బెంగాల్‌లో సాంఘిక, వివేచనాత్మక సంస్కరణ లకు దారి తీసింది. వీటన్నిటి వలన రాజా రామ్మోహన్ రాయ్, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనములో ఒక ముఖ్యుడిగా భావింపబడెను. రాయ్ రాధా నగర్, బెంగాల్‌లో 1772 లో జన్మించెను. కుటుంబములో మతపరమైన వైవిధ్యము ఉంది. తండ్రి రమాకాంత్ ఒక వైష్ణవుడు కాగా, తల్లి తరిణి శాక్తమతమునకు చెందినది. రామ్మోహన్ బెంగాలీ, పర్షియన్, అరబిక్, సంస్కృత భాషలను పదిహేనో యేడు వరకు అభ్యసించెను. యుక్తవయస్సులో కుటుంబ ఆచారములతో సంతృప్తి పొందక, యాత్రలు సాగించడము మొదలు పెట్టెను. ఆ తరువాత కుటుంబ వ్యవహారములు చూసుకోవడానికి తిరిగి వచ్చి, కలకత్తాలో వడ్డీ వ్యాపారిగా మారెను. 1803 నుండి 1814 వరకు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీలో పని చేసెను. వీర్ థొ పొత్తు ప్రస్థుథం ఫీత్జీలో చదివె చరన్ కూద పనిచేసారు. భారత సంఘ సంస్కరణల చరిత్ర లోనే రామ్మోహన్ రాయ్ పేరు, సతీసహగమనమును రూపుమాపడముతో ముడిపడి చిరస్థాయిగా నిలిచిపోతుంది. రామ్మోహన్ రాయ్, హిందూ పూజారుల అధికారమును ధిక్కరించి, అ కాలములో సాధారణమైన బహు భార్యత్వము నేరమని జనులకు నచ్చ చెప్పెను.జయేంద్ర ఒక్క సంగ సంస్కర్థ. తాను సంకల్పించిన సామాజిక, న్యాయ, మతపరమైన ఉద్యమాలలో రాయ్ మానవత్వమునే ప్రధానముగా తీసుకొనెను. జనులకు తన ఉద్దేశము సమాజములో ఉన్న మంచి సంప్రదాయములను నిర్మూలించడము కాదని, కేవలము వాటిపై సంవత్సరముల పాటు నిరాదరణ వలన పేరుకు పోయిన కుళ్ళును తుడిచి వెయ్యడము అని చూపించుటకు కష్టపడెను. ఉపనిషత్తులను గౌరవించి, సూత్రములను చదివెను. విగ్రహారాధనను ఖండించెను.


## మూడు ముళ్లు- ఏడడుగులు!



స్త్రీ పురుషులు శాస్త్రబద్ధంగా, ధర్మబద్ధంగా, సమాజబద్ధంగా దంపతులై సాంసారిక జీవితాన్ని కొనసాగిస్తూ, ధర్మార్థ కామమోక్షాల సాధన దిశగా వీలు కలిగించే ప్రక్రియ 'వివాహ ప్రక్రియ'. వివాహబంధంతో స్త్రీ పురుషులు ఇరువురి మధ్య సదవగాహన ఏర్పడి, ఆరోగ్యకరమైన దాంపత్య జీవనం కొనసాగి, జీవితాలకు పరిపూర్ణత సిద్ధిస్తుంది. ఫలప్రదమైన సంతాన రూపంలో వంశం 'మూడు పూవులు ఆరుకాయలు'గా శోభిస్తుంది. వేదమంత్రాల మధ్య మంగళ సూత్రంతో మూడు ముళ్లు వేసి, ఆ తర్వాత ఏడడుగులు నడిచి 'నవ దంపతులు' అవుతారు. జీలకర్ర, బెల్లం మధ్య విడదీయరాని బంధం వివాహ బంధానికి ప్రతీక. మూడు ముళ్లలో మొదటి రెండు ముళ్లు గట్టిగా, మూడో ముడి వదులుగా వేస్తారు. మొదటి ముడి రెండు శరీరాలను, రెండవ ముడి రెండు మనసుల్ని గట్టిగా బంధించి వేస్తే, మూడవ ముడి వానప్రస్థం తర్వాత మోక్షప్రాప్తి కోసం వదులుగా ఉంటుంది. 'మనో వాక్కాయ కర్మల' సాక్షిగా మూడు ముళ్లు వేస్తారు. 'త్రికరణ శుద్ధి'గా దాంపత్యం నెరపమని పెద్దలు ఆశీస్సులు అందిస్తూ వివాహ క్రతువు నిర్వహిస్తారు. క్షయం, స్థాపనం, వృద్ధి అనే ఈ మూడు అంశాలకూ మూడు ముళ్లు నిదర్శనం. వివాహ బంధంతో బ్రహ్మచర్యం క్షయిస్తుంది. గృహస్త జీవితం స్థాపితమవుతుంది. ఫలితం ఏమిటంటే, సంతానాభివృద్ధి. ఆ తర్వాత కుటుంబ వ్యవస్థ పటిష్ఠమై వంశాభివృద్ధి కలుగుతుంది. వివాహ సమయంలో కన్యాదాత 'ధర్మేచ, అర్థేచ, కామేచ నాతిచరామి' అంటూ వరునితో చేయించే ప్రతిజ్ఞలు కూడా మూడే కనుక, మూడు ముళ్ల బంధం ముచ్చటైన బంధం! ఈ మూడు ముళ్ల బంధం 'ముళ్ల బంధం' కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత దంపతులదే. తన్మయత్వం కలిగించే తలంబ్రాల కార్యక్రమం తర్వాత పరమ పావనమైన అగ్నిహోత్రుని సాక్షిగా పాణిగ్రహణం చేసిన వరుడు, వధువుతో ఏడడుగులు వేయిస్తాడు. అదే ఏడడుగుల బంధం! అలా ఏడడుగులు నడిచాక, వధువు గోత్రం వరుని గోత్రమవుతుంది. అలా ఏడడుగులు నడిస్తే, వధువు ఇంటిపేరు వరుని ఇంటిపేరవుతుంది. అందుకే, ఇది సప్తపది!! మొదటి అడుగు ఇష్టం కోసం, రెండవది బలం కోసం, మూడవ అడుగు వ్రతం కోసం, నాల్గవది సౌఖ్యం కోసం, ఐదవ అడుగు ఇంద్రియ పుష్టికై, ఆరవది ఋతువుల కోసం, ఏడవ అడుగు గృహస్థాశ్రమ హోమ యజ్ఞాల కోసం.. హోతలను అనుగ్రహిస్తూండాలని ఆ సర్వాంతర్యామిని అర్థిస్తూ, వరుడు వధువును ఏడడుగులతో అనుసరిస్తాడు. మూడు ముళ్లూ- ఏడడుగులతో ఏర్పడిన బంధం ఏడేడు జన్మల బంధంలా మారి 'నవ దంపతులు' ఆదర్శ గార్హస్థ్య జీవితం గడపాలన్నదే మహర్షుల ఆశంస.. ఆర్యుల ఆకాంక్ష.. పెద్దల ఆశీర్వాదం కూడా.


## దశరథుని మరణం భరతుని విషాదం

(నిన్నటి తరువాయి)



నా కొడుకు పురు షోత్తముడు. నేను హీనుణ్ణి. హీనాతిహీనుణ్ణి. నాకు జీవించే హక్కు లేదు." విలవిల్లాడాడు దశరథుడు."ఊరుకోండి." ఓదార్చింది కౌసల్య."వెళ్ళిపోతున్నాను దేవీ! వెళ్ళిపోతున్నాను. అదిగో! ఎవరో పిలుస్తున్నారు, రారమ్మని చేతులు జాస్తున్నారు. మేఘాల చాటు నుంచీ, శూన్యాల్లోంచి వందలు వేలాదిగా గొంతులు ఘోషిస్తున్నాయి. రాముణ్ణి చూడకుండానే వెళ్ళిపోతున్నాను దేవీ, నా రాముణ్ణి నేను చూడకుండానే వెళ్ళిపోతున్నాను. కలువరేకుల్లాంటి కళ్ళు, కొనదేలిన ముక్కు, నిటారైన కనుబొమలు, చందమామలాంటి ముఖం... సర్వాంగసుందరుడు రాముణ్ణి వనవాసానంతరం మీరంతా చూస్తారు. చూసిన మీరంతా ధన్యులు, అదృష్టవంతులు. నేనే దురదృష్టవంతుణ్ణి." వేలాడిపోయాడు దశరథుడు. "మహారాజా మహారాజా" కౌసల్య గొంతు చించుకుని అరుస్తోంది. ఆ అరుపులేవీ ధశరథునికి వినిపించట్లేదు."రామా! నా తండ్రీ! అమ్మా! సీతమ్మా! లక్ష్మణా! మీరంతా నన్ను క్షమించాలి. కౌసల్యా, సుమిత్రా! మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను, నా తప్పులు మన్నించండి. కైకా! రాక్షసీ! నా చావుకి నువ్వే కారణం, నిన్ను మాత్రం క్షమించను, క్షమించలేను." అంటూ గగ్గోలు పెట్టాడు దశరథుడు. గగ్గోలు పెడుతున్నట్టుగా అతనికి అనిపించిందంతే! దగ్గరగా ఉన్న కౌసల్యకు మాత్రం మహారాజు ఏదో మూలుగుతున్నట్టనిపించింది. మూలిగి మూలిగి ముగిసిపోయాడు దశరథుడు. చనిపోయాడు. ఆకాశంలోంచి ఓ నక్షత్రం రాలిపోయింది. తెల్లారింది.వందిమాగధులు, పరిచారికలుసహా కౌసల్యామందిరానికి చేరుకున్నది సుమిత్ర. విషయం తెలుసుకుని బోరుమందామె. భూమిపై పడి శోకించింది.రాత్రి ఏ వేళకో కాని కైకకు నిద్రపట్టలేదు. తెల్లారినా మేల్కొనలేదామె. ఇంకా నిద్రపోతూనే ఉన్నది. దశరథుడు తన గొంతు నులుముతున్నట్టుగా కలగన్నదామె. ఊపిరాడక విలవిల్లాడుతూ లేచి కూర్చుంది. దగ్గుతూ, కన్నీటి పర్యంతమవుతూ చుట్టూ చూసింది. ఎటు చూస్తే అటు విషాదం కొట్టొచ్చినట్టుగా కనిపించసాగింది. కిటికీ రెక్కలు తొలగించి, కౌసల్య మందిరంకేసి చూసింది. గుంపులు గుంపులుగా జనం కనిపించారక్కడ. ఏమైంది? ఆందోళన చెందింది కైక. "మంథరా" కేకేసింది. వచ్చిందామె."కౌసల్య మందిరం దగ్గర గుంపుగా ఆ జనం ఏమిటే? ఏమైందక్కడ?""మహారాజు మరణించాడమ్మా" చెప్పింది మంథర. దిగ్భ్రాంతి చెందింది కైక. పరుగుదీసిందక్కడికి.మంత్రులూ, సామంతులూ సర్వులూ చేరుకున్నారక్కడికి. రాణులు ముగ్గురినీ ఓదార్చసాగారు. కన్న కొడుకులెవరూ లేకపోవడంతో, మహారాజు సంస్కారాలకు తొందర పడలేదు. రాజు కళేబరాన్ని నూనె కాగులో ఉంచి, దానికి రక్షణ కల్పించారు. అటు రామవనవాసం, ఇటు మహారాజు మరణం అయోధ్య పౌరుల దుఃఖానికి అంతులేకుండా పోయింది. అందరూ శోకార్తులైనారు.ఆ రోజు గడిచింది. మర్నాడు, మహారాజు మరణించిన రెండో రోజు, రాజ్యకర్తలు గౌతమ, కాత్యాయన, మౌద్గల, మార్కండేయ, జాబాలి, కాశ్యప, వామదేవ, మంత్రులసహా సభను అలంకరించారు. రాజపురోహితుడు వసిష్ఠుని ప్రార్థించారిలా."నిన్నటి రాత్రి కాళరాత్రిలా గడిచింది మహామునీ! ఎక్కువకాలం నిరీక్షించడం మంచిది కాదని పిస్తోంది. అరాచకత్వం ప్రబలే ప్రమాదం ఉంది. అందుకని, దయచేసి, రాజ్యభారం వహించేందుకు వెంటనే భరతుణ్ణి రప్పించండి."సరేనన్నట్టుగా తలూపాడు వసిష్ఠుడు. దూతలను రప్పించాడక్కడికి. వారికి చెప్పాడిలా. "మీరు వెళ్ళి, భరత శత్రుఘ్నులను వెంటనే అయోధ్యకు రమ్మని మా మాటగా వారికి చెప్పండి. మహారాజు మరణవార్తనుగానీ, రామవనవాసంగానీ ఏదీ వారికి తెలియకూడదు.""ఆజ్ఞ" అన్నారు దూతలు."మీ ముఖాల్లో ఎలాంటి విషాదఛాయలు కనిపించరాదు.""అలాగే""వెళ్ళిరండి, కానుకలు కూడా తీసుకుని వెళ్ళండి."కానుకలు అందుకుని, అశ్వారూఢులై దూతలు బయల్దేరారక్కణ్ణుంచి. ప్రయాణించి, కొద్దిరోజులకి గిరివ్రజపురానికి చేరుకున్నారు. దూతలు నగరానికి చేరిన రాత్రి, మనసులో బాధనిపించి భరతునికి ఎంతకీ నిద్రరాలేదు. ఏ వేళకో వచ్చింది.

## గోళ్లలో మట్టిచేరి నొప్పిగా ఉందా? అయితే ఇలా చేయండి!



పొలం పనులు చేసేవారు ఎక్కువగా బురద, మట్టిలో తిరగాల్సి వస్తుంది. ఆ సమయంలో మట్టి కాళ్ల గోళ్లలోకి చేరి ఫలితంగా నొప్పిని కలిగిస్తుంది. అయితే ఈ సమస్య వీరికే కాదు సిటీల్లో ఉండేవారికి కూడా ఎదురవుతుంది. గోర్లను సరిగా శుభ్రం చేసుకోకపోయినా ఈ సమస్యకు గురవ్వాల్సిందే. దీంతో భరించలేని నొప్పిని ఫేస్ చేయాల్సి వస్తుంది. ఈ బాధ నుంచి విముక్తి పొందాలంటే ఇంటి చిట్కాలే సరిపోతాయి. ఇంట్లో ఇవి ఉంటే చాలు. కొన్నిరోజుల్లోనే సమస్యను అదిగమించవచ్చు. మరి అవేంటో తెలుసుకోండి.

**టీ ట్రీ ఆయిల్:** 3 చుక్కల టీ ట్రీ ఆయిల్, కొబ్బరి నూనె రెండింటినీ బాగా కలుపాలి. ఈ మిశ్రమాన్ని కాటన్ ప్యాడ్ మీద వేసి నొప్పిగా ఉండే గోళ్ళపై రాయాలి. రోజుకు రెండుసార్లు చొప్పున ప్రతిరోజూ చేస్తే నొప్పి మాయమైపోతుంది.

**విక్స్ వాపోరబ్ :** ముందుగా పెరిగున్న గోళ్లను కట్ చేయాలి. తర్వాత గోళ్లను శుభ్రం చేయాలి. తర్వాత నొప్పిగా ఉన్నగోళ్ల మీద విక్స్ వాపోరబ్‌ను రాయాలి. తర్వాత శుభ్రపరిచిన గుడ్డను ఆ బొటనవేలు మీద కప్పాలి. రాత్రంతా అలానే వదిలేస్తే ఫలితం ఉంటుంది. ఇలా కొన్ని పడుకునే ముందు కొన్ని వారాలపాటు చేస్తే సరిపోతుంది.

**ఒరేగానో ఆయిల్ :** ఒక టీస్పూన్ కొబ్బరి నూనెలో నాలుగు చుక్కల ఒరేగానో నూనె వేసి బాగా కలుపాలి. ఈ మిశ్రమాన్ని ప్రభావిత గోరకు రాయాలి. ఇది పూర్తిగా ఆరేవరకు వదిలేయాలి. ఇలా ప్రతిరోజూ రెండుసార్లు చేయాలి.

**ఆలివ్ లీఫ్ ఎక్స్‌ట్రాక్ట్ :** ఆలివ్ ఆకు సారం యాంటీ ఫంగల్ లక్షణాలను ప్రదర్శిస్తుందని పరిశోధనలు చెబుతున్నారు. ఇది గోళ్ళను మళ్లీ ఆరోగ్యంగా ఉంచుతాయి. నొప్పిగా ఉన్న బొటనవేలు గోళ్లపైన ఆలివ్ ఆకు సారం అప్లై చేయాలి. దీనిని ఆరబెట్టాలి. ప్రతిరోజూ రెండుసార్లు చొప్పున ప్రతిరోజూ చేస్తే మంచిది.

**ఓజోనైజ్డ్ పొద్దుతిరుగుడు నూనె:** ఓజోనైజ్డ్ పొద్దుతిరుగుడు నూనె శిలీంధ్ర లక్షణాలను ప్రదర్శిస్తుంది. ఓజోనైజ్డ్ పొద్దుతిరుగుడు నూనెను గోళ్లకు రాయాలి. తర్వాత శుభ్రమైన గుడ్డతో కప్పిపెట్టాలి. ప్రతిరోజూ ఇలా చేస్తే సరిపోతుంది.

**వెనిగర్:** అరకప్పు వెనిగర్, మూడు కప్పుల నీరు తీసుకొని ఒక గిన్నెలో బాగా కలుపాలి. ఈ మిశ్రమంలో పాదాలను 20 నిమిషాల పాటు నానబెట్టాలి. ఇలా తరుచూ చేస్తుంటే నొప్పి నుంచి విముక్తి పొందుతారు.

**వెల్లుల్లి:** వెల్లుల్లిలో యాంటీమైకోటిక్ లక్షణాలను కలిగి ఉన్న అజోయిన్ అనే బయోయాక్టివ్ సమ్మేళనం ఉంటుంది. గోళ్ళ ఫంగస్‌కు కారణమయ్యే ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌తో పోరాడటానికి వెల్లుల్లి సహాయపడుతుంది. వెల్లుల్లిపై నుండే తొక్కను వలిచి బాగా చూర్ణం చేయాలి. ఈ పేస్ట్‌ను నొప్పిగా ఉన్న గోళ్ల మీద పెట్టాలి. అరగంట తర్వాత పాదం కడిగేసుకుంటే సరిపోతుంది. ఇలా ప్రతి రోజూ రెండుసార్లు చేస్తే నొప్పి తగ్గుతుంది.

**హైడ్రోజన్ పెరాక్సైడ్:** ఒక కప్పు హైడ్రోజన్ పెరాక్సైడ్ ద్రావణాన్ని తీసుకొని మూడు కప్పుల నీటితో కలుపాలి. ఈ మిశ్రమాన్ని పెద్ద టబ్‌లోకి మార్చాలి. ఈ నీటిలో పాదాలను 20 నిమిషాల పాటు నానబెట్టాలి. నొప్పి తగ్గేంతవరకు డైలీ ఇలా చేయాలి. చాలా తొందరగా సమస్య తగ్గిపోతుంది.

**కలబంద:** కలబందలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఈ రెండు లక్షణాలు గోరు ఫంగస్‌కు కారణమయ్యే చర్మశోథలతో పోరాడటానికి సహాయపడతాయి. కలబంద జెల్‌ను బాధిత గోళ్ళకు అప్లై చేయాలి. 20 నిమిషాల తర్వాత కడిగేస్తే సరిపోతుంది. రోజూ రెండుసార్లు ఇలా చేస్తే గోరునొప్పి తగ్గిపోతుంది.

## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? అది డెంగ్యూ జ్వరమే

రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. అందులో ముఖ్యంగా ఇప్పుడు అందరినీ కలవరపెడుతున్న వ్యాధి కరోనా వైరస్. జలుబు, దగ్గు, జ్వరం దీని ప్రధాన లక్షణాలు అయినా.. కొంతమందిలో కీళ్లనొప్పులు, అధిక జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. మరి ఇది టైఫాయిడ్ జ్వరమా లేదంటే కరోనా లక్షణాలా అని సంకోచిస్తూ వైద్యుడిని సంప్రదిస్తున్నారు. తీరా చూస్తే అది డెంగ్యూ అని అర్థమవుతుంది. మరి డెంగ్యూ జ్వరానికి ముందుగా వచ్చే లక్షణాలు తెలిస్తే కరోనా భయం లేకుండా ఉంటుంది కదా. అందుకే డెంగ్యూ జ్వరం లక్షణాలు ఎంటో తెలుసుకోండి.


లక్షణాలు : శరీరం ఉష్ణోగ్రత విపరీతం పెరుగుతుంది. ఎప్పులేనటువంటి తలనొప్పికి గురవుతారు. ఏం తిన్నా వాంతులు, విరేచాలు అవుతాయి. కంటి గుడ్లు నొప్పిగా అనిపిస్తాయి. కళ్లతో చూడాలన్నా భారంగా ఉంటుంది. కళ్లు మంటలు కూడా ఉంటాయి. చర్మం రాషెస్‌కు గురవుతుంది. గొంతు దగ్గర ఉండే గ్రంధులు ఉబ్బుతాయి. ఇవి మాత్రమే కాదు తీవ్రమైన కడుపు నొప్పి కూడా వేధిస్తుంది. చిగుళ్ల, ముక్కులో రక్తస్రావం జరుగుతుంది. మూత్రం, మలంలో రక్తం పడుతుంది. డెంగ్యూ వైరస్ సోకినప్పుడు శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా మారుతుంది. అలసట, ఆందోళన, చిరాకు వంటి సమస్యలు కూడా డెంగ్యూకి కారణమవుతుంది. జలుబు వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. తెలుసుకున్నారు కదా. ఈ లక్షణాలు ఏవైనా డెంగ్యూ జ్వరాన్ని తెలియజేస్తుంది.

దేవలోకమున ను దేవతల యెదుట
కనులవిందు గాను కచెరిజేయ
తరలివెడలె" బాలు"
తనదుపాటలతోడ!
తనివితీ రపాడి ధన్య
మొంద!



– మల్లాది సోమేశ్వర శర్మ,
9603995769






## 1970ల నాటి కథలో అమలా పాల్




కరోనా -లాక్‌డౌన్ కారణంగా వెండితెరలు మూతపడటంతో అందరూ మొబైల్ తెరకు వచ్చేశారు. ప్రేక్షకులే కాదు... దర్శకనిర్మాతలు ఈ దారిన వస్తున్నారు. వెబ్‌సిరీస్‌లు, వెబ్ సినిమాలు అంటూ టీ20 సినిమా గురించే ఆలోచిస్తున్నారు. దీనికి హీరోయిన్లు కూడా అతీతం కాదు. సమంత ఇప్పటికే 'ఫ్యామిలీ మ్యాన్ 2' చేయగా... నిత్య మేనన్, సాయిపల్లవి, కాజల్ అగర్వాల్, తమన్నా ఆ ప్రయత్నాల్లో ఉన్నారని తెలుస్తోంది. ఇప్పుడు అమలాపాల్ కూడా అదే పని చేస్తోంది. 1970ల నాటి కథతో తెలుగు- తమిళంలో ఓ వెబ్ సిరీస్ తెరకెక్కిస్తున్నారు. అప్పటి పరిస్థితుల్ని తెలిపే నవల ఆధారంగా ఈ బోల్డ్ వెబ్ సిరీస్‌ను రూపొందిస్తున్నారు. ఇందులో ప్రధాన పాత్రధారిగా అమలా పాల్ కనిపించనుంది. అయితే ఈ సిరీస్ రెండో కావడం గమనార్హం. హిందీలో మహేశ్ భట్, జియో స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న హిందీ వెబ్ సిరీస్‌లో నటించడానికి అమలా పాల్ ఇటీవల ఓకే చెప్పిన విషయం తెలిసిందే. దీని ద్వారా అమలాపాల్ బాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. అంటే అమలా పాల్ ఓటీటీలోనూ తన జోరు చూపించాలని చూస్తోందన్నమాట.

## ఇక సీనియర్స్‌తోనూ...!



చేతిలో సినిమాలు లేకపోయినా.. సోషల్ మీడియాలో అందాల ఆరబోతలో రకుల్ ప్రీత్ కన్నా ముందెవరు ఉండరు. జిమ్ డ్రెస్ అయినా, ఎయిర్‌పోర్ట్ అయినా ఎందులోనైనా రకుల్ హాట్ అందాల ముందు అందరూ దిగదుడుపే. లాక్‌డౌన్‌లోను సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫొటోస్‌తో హంగామా చేస్తున్న రకుల్‌ని స్టార్ హీరోలు లైట్ తీసుకున్నారు. మరోవైపు యంగ్ హీరోలు రకుల్‌ని పట్టించుకోవడం లేదు. అలాంటి టైంలోనే టాలీవుడ్‌లోను, బాలీవుడ్‌లోను సీనియర్ హీరోలకి గాలం వేస్తుంది. ఇప్పటికే తెలుగులో నాగార్జున మన్మథుడు 2 లో నటించిన రకుల్.. బాలీవుడ్‌లో అజయ్ దేవగన్ తోనూ నటించింది. తాజాగా రకుల్ టాలీవుడ్ సీనియర్ హీరోలకి ఓకే చెప్పబోతోంది అనే టాక్ నడుస్తుంది. ఒకప్పుడు ఎన్టీఆర్, మహేష్, రామ్ చరణ్, అల్లు అర్జున్‌లతో నటించిన రకుల్ ప్రీత్‌కు ఇప్పుడు వీరి సరసన నటించే అవకాశాలు రావడం లేదు. అందుకే సీనియర్స్‌కి కమిట్ అవుదామని రకుల్ డెసిషన్ తీసుకుందట. అందులో భాగంగా చిరంజీవి, బాలకృష్ణ లాంటి సీనియర్స్ కి తాను మీ సినిమాల్లో నటించడానికి సిద్ధమనే సంకేతాలు పంపుతుందట. ఇప్పటికే సీనియర్ హీరోల నుండి రకుల్‌కి ఆఫర్స్ వెళుతున్నాయని.. రకుల్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చి.. వారి సరసన నటించేందుకు రెడీగా ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి.



## రవితేజ 'కిలాడీ' అవుతాడా?

రవితేజ అనగానే గుర్తొచ్చే జోనర్ మాస్. అందుకే మాస్ మహరాజ్ అని అభిమానులు ముద్దుగా పిలుచుకుంటారు. దానికి తగ్గట్టే రవితేజ సినిమాల ఎంపిక కూడా ఉంటుంది. ఒకటి రెండు ఆ తరహా సినిమాలు బోల్తా కొట్టినా... మాస్ అంటే రవితేజనే. దీనిని మరోసారి రుజువు చేయడానికి 'కిలాడీ' అవతారమెత్తబోతున్నాడని తెలుస్తోంది. రమేశ్ వర్మ దర్శకత్వంలో రవితేజ నటించబోతున్న సినిమాకు 'కిలాడీ' అని పేరు పెడతారని తెలుస్తోంది. హవీశ్ ప్రొడక్షన్ పతాకంపై రూపొందనున్న ఈ సినిమాలో రవితేజ్ సరసన రాశిఖన్నా, నిధి అగర్వాల్ నటించనున్నారు. అన్నీ కుదిరితే నవంబరులో సినిమా చిత్రీకరణ మొదలుపెడతారని తెలుస్తోంది. 'రాక్షసుడు' లాంటి థ్రిల్లింగ్ సినిమా తర్వాత రమేశ్ వర్మ చేస్తున్న చిత్రమిది. మరి మాస్ టైటిల్‌తో మాస్ మహరాజ్‌ను ఎలా చూపిస్తారో చూడాలి. ప్రస్తుతం రవితేజ 'క్రాక్' సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శ్రుతి హాసన్ కథానాయిక.

## అక్కా చెల్లెళ్లుగా సమంత.. రష్మిక?



ఒక సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండటం సాధారణ విషయమే. కొన్ని సినిమాల్లో హీరోయిన్లు అక్కా చెల్లెల్లుగా నటించినా.. ఒకరు స్టార్ హీరోయిన్ అయితే మరొకరి ఓ మోస్తరు పేరున్న హీరోయిన్ అయి ఉంటుంది. కానీ ఓ యువ దర్శకుడు తెరకెక్కించబోయే చిత్రంలో ఇద్దరు టాలీవుడ్ స్టార్ హీరోయిన్లు అక్కాచెల్లెళ్లుగా నటించనున్నారట. వివాహం అయినా తనదైన శైలిలో సినిమాలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సమంత అక్కినేని.. తెలుగు సినీపరిశ్రమలో అడుగుపెట్టిన అనతి కాలంలోనే వరుస విజయాలతో టాప్ హీరోయిన్ అనిపించుకున్న రష్మిక మందన కలిసి ఓ సినిమాలో అక్కాచెల్లెళ్లుగా నటించబోతున్నట్లు చిత్రసీమలో గుసగుసలు వినిపిస్తున్నాయి. లాక్‌డౌన్ సమయంలో ఓ యువ దర్శకుడు వీరిద్దరి కోసం మహిళా ప్రాధాన్యమున్న ఓ కథను సిద్ధం చేశాడట. ఆ కథను విన్న సమంత, రష్మిక అక్కాచెల్లెళ్లుగా నటించడానికి ఒప్పుకున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ నిర్మించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అన్ని కుదిరి సినిమా పట్టాలెక్కితే ఈ క్రేజీ కాంబినేషన్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం లాక్‌డౌన్ కారణంగా సమంత ఇంట్లోనే ఉంటూ టెర్రస్ గార్డెనింగ్ చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తోంది. లాక్‌డౌన్‌కు ముందు హిందీ వెబ్‌సిరీస్ ఫ్యామిలీ మ్యాన్-2లో నటించింది. మరోవైపు రష్మిక.. అల్లు అర్జున్‌తో 'పుష్ప' చిత్రంలో నటిస్తోంది. అలాగే తమిళ, కన్నడ భాషల్లోనూ పలు సినిమాలు చేస్తోంది. లాక్‌డౌన్‌తో సినిమా షూటింగ్స్ అన్ని వాయిదా పడటంతో ప్రస్తుతం రష్మిక కూడా ఇంట్లోనే ఉంటుంది.

## రాజ్‌తరుణ్ మరో చిత్రం మొదలైంది



యంగ్ హీరో రాజ్‌తరుణ్, విజయ్ కుమార్ కొండా కాంబినేషన్‌లో వనమాలి క్రియేషన్స్ ప్రై.లి కొత్త చిత్రం ప్రారంభం. యంగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా కొండా విజయ్ కుమార్ దర్శకత్వంలో శ్రీమతి పద్మ సమర్పణలో వనమాలి క్రియేషన్స్ ప్రై.లి ప్రొడక్షన్ నెం.1గా మహిదర్, దేవేష్ నిర్మాతలుగా ఒక డిఫరెంట్ థ్రిల్లర్ మూవీ హైదరాబాద్ కోకాపేటలో పూజా కార్యక్రమాలతో ఈ రోజు ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ కె.ఎస్.రామారావు క్లాప్ కొట్టగా ప్రముఖ నిర్మాత గోపినాథ్ ఆచంట కెమెరా స్విచాన్ చేశారు. మొదటి సన్నివేశాన్ని దేవుడి చిత్రపటాలపై చిత్రీకరించారు. స్క్రిప్ట్‌ను కె.ఎస్. రామారావు చేతుల మీదుగా దర్శకుడు విజయ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా.. దర్శకుడు విజయ్ కుమార్ కొండా మాట్లాడుతూ – "గుండె జారి గల్లంతయ్యిందే, ఒక లైలా కోసం, ఒరేయ్ బుజ్జిగా చిత్రాలకు పూర్తి భిన్నంగా ఈ సినిమా ఉంటుంది. రాజ్ తరుణ్‌తో ఫుల్ లెంగ్త్ లవ్ ఎంటర్‌టైనర్‌గా 'ఒరేయ్ బుజ్జిగా..' మూవీ చేశాను. సినిమా చాలా బాగా వచ్చింది. ఇప్పుడు లవ్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటూనే ఒక డిఫరెంట్ థ్రిల్లర్‌గా ఈ మూవీ ఉంటుంది." అన్నారు. యంగ్ హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ – "విజయ్ కుమార్ గారు చాలా టాలెంటెడ్ డైరెక్టర్. ఆయన దర్శకత్వంలో ఒరేయ్ బుజ్జిగా మూవీని చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. డెఫినెట్‌గా అది ఒక మంచి సినిమా అవుతుంది. వెంటనే ఆయనతో మరోసారి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది." అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పలమర్తి అనంత్ సాయి మాట్లాడుతూ – "రాజ్‌తరుణ్, కొండా విజయ్ కుమార్ గార్ల కాంబినేషన్‌లో డిఫరెంట్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరిస్తుంది. ఈ రోజు నుండి నాన్‌స్టాప్‌గా షూటింగ్ జరిపి చిత్రాన్ని పూర్తిచేయనున్నాం" అన్నారు.

## ఆ యంగ్ హీరో చేతికి మరో రీమేక్.. ?



తెలుగు సినిమా ఇండస్ట్రీలో రీమేక్‌ల హవా నడుస్తుంది. తెలుగు నుండి ఇతర భాషల్లో రీమేక్ కోసం ఏ రేంజిలో సినిమాలు వెళ్తున్నాయో, అలాగే ఇతర భాషల నుండి తెలుగులోకి ఆ రేంజిలోనే వస్తున్నాయి. ఇప్పటికే చాలా రీమేక్ చిత్రాలు సెట్స్ పై ఉన్నాయి. ఇంకా కొన్ని చర్చల దశలో ఉన్నాయి. అలా చర్చల దశలో ఉన్న సినిమాల్లో ఆర్టికల్ 15 కూడా ఒకటి. బాలీవుడ్ లో విమర్శకుల ప్రశంసలందుకున్ను ఈ చిత్రం తెలుగులో రీమేక్ అవనుందట.గత కొన్ని రోజులుగా ఈ విషయమై సోషల్ మీడియాలో అనేక వార్తలు వస్తున్నాయి. రీమేక్ లపై అమితాసక్తి గల హీరో వెంకటేష్ ఆర్టికల్ 15 తెలుగు రీమేక్ లో నటిస్తున్నాడని, సురేష్ బాబు నిర్మాతగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. తాజా సమాచారం ప్రకారం ఆర్టికల్ 15 మరో హీరో చేతికి వెళ్ళిందట. క్షణం, గూఢాచారి, ఎవరు వంటి చిత్రాలతో తెలుగు సినిమా ఇండస్ట్రీలో తనకంటూ సెపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పర్చుకున్న అడవి శేష్ ఆర్టికల్ 15 రీమేక్ లో హీరోగా చేస్తున్నాడట. ఇన్విజిబుల్ గెస్ట్ సినిమాని ఎవరు గా తీర్చిదిద్ది మంచి విజయం అందుకున్న అడవి శేష్, ఆర్టికల్ 15 రీమేక్ తో వస్తున్నాడని ప్రచారం ఊపందుకుంది. ప్రస్తుతానికి ఈ రీమేక్ విషయమై అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం మేజర్ సినిమా చేస్తున్న అడవి శేష్, ఆర్టికల్ సినిమాని ఒప్పుకుంటాడో లేదో చూడాలి.



## మళయాలీ చిత్రంపై మక్కువ..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని దిల్ రాజు నిర్మిస్తున్నారు. రాజకీయాల్లో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ డైరెక్ట్ సినిమాల కంటే రీమేక్ చిత్రాలపైనే ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నాడట. రీమేక్ చిత్రాలైతే పనులన్నీ చకచకా జరిగిపోతాయన్న ఉద్దేశ్యంతో వాటిపై దృష్టి పెట్టాడట. ప్రస్తుతం వకీల్ సాబ్ చిత్రం సెట్స్ పై ఉండగా మరో రీమేక్ చేసే ఆలోచనలో ఉన్నాడట.గత కొన్ని రోజులుగా మళయాలీ చిత్రాలు తెలుగులోకి వరుస కట్టేస్తున్నాయి. ఇప్పటికే చాలా చిత్రాలు సెట్స్ మీద ఉన్నాయి. తాజాగా అయ్యప్పనుమ్ కోషియం చిత్రాన్ని పవన్ కళ్యాణ్ రీమేక్ చేయాలని భావిస్తున్నాడట. పృథ్వీ రాజ్, బిజు మీనన్ నటించిన ఈ సినిమా మళయాలంలో మంచి సక్సెస్ సాధించింది. ఇటీవల ఈ చిత్రాన్ని చూసిన పవన్ కళ్యాణ్, రీమేక్ పై ఆసక్తిగా ఉన్నాడట.సితార ఎంటర్ టైన్ మెంట్స్ ఈ చిత్ర రీమేక్ హక్కులని కొనుక్కుంది. రానా, రవితేజ హీరోలుగా రీమేక్ అవుతుందని వార్తలు వచ్చాయి. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఆసక్తిగా ఉండడంతో మరో హీరోని వెతకాలని అనుకుంటున్నారట. అన్నీ కుదిరి ఈ సినిమా సెట్ అయితే గనక వచ్చే ఏడాది సెట్స్ మీదకి వెళ్లనుందట. మరి వరుస పెట్టి రీమేక్ చిత్రాలు చేస్తుంటే అభిమానులు ఎలా స్పందిస్తారో..!

## పూజా కూడా టెన్షన్ పడేదట..!

హీరోయిన్స్ చాలామంది కెరీర్ ఆరంభించిన కొత్తల్లో తాము నటించిన సినిమా విడుదలవుతుంది అంటే ఆ రాత్రి వాళ్ళకి నిద్రపట్టదు. తమ సినిమా హిట్ అయితే తర్వాత మంచి అవకాశాలు వస్తాయి. లేదంటే హీరోయిన్స్ కెరీర్ గల్లంతే. అందుకే వారికి సినిమాల విడుదల అంటే యమా టెన్షన్. తాజాగా టాప్ హీరోయిన్ పూజాహెగ్డే కూడా అదే చెబుతుంది. సినిమాల్లోకి వచ్చిన కొత్తల్లో ఫ్రైడే వస్తుంది అంటే చాలా భయపడేదట. సినిమాల్లోకి వచ్చిన కొత్తల్లో నటీనటులు ఎవరికైనా ఒత్తిడి ఉంటుంది అని.. శుక్రవారం వస్తుంది అంటే తెలియని టెన్షన్ ఫీలవుతారని చెబుతుంది. ఎందుకంటే సినిమా వాళ్ళ జాతకాలు ముడి పడి ఉండేది ఆ శుక్రవారంతోనే అని చెబుతుంది పూజాహెగ్డే. అందరిలాగే పూజాహెగ్డే కూడా శుక్రవారం అంటే భయపడేదట. నా సినిమా విడుదలవుతుంది అంటే అందరిలాగే నేను ఉత్కంఠగా ఎదురు చూస్తుంటాను. ముందు రోజు నిద్ర కూడా పట్టేది కాదు. ఎవరి నుండి ఏం ఫోన్ వస్తుంది, ఎవరేం చెబుతారో అని తెగ టెన్షన్ ఫీలయ్యేదానిని. కానీ ఇప్పుడు అంత టెన్షన్ పడడం లేదు. ఏం జరిగినా మన మంచికే అనే పాజిటివ్‌నెస్‌తో ఆలోచించడం మొదలు పెట్టాను అని చెబుతుంది. అంతేకాకుండా తాను ఎంచుకున్న పాత్ర కోసం 100 శాతం కష్టపడతాను అని చెబుతుంది పూజాహెగ్డే. ఇక మిగతాది ప్రేక్షకులే చూసుకుంటారు. హిట్ అయితే కష్టానికి తగ్గ ఫలితం దక్కింది అని అనుకుంటాను అంటూ ఫ్రైడే టెన్షన్ గురించి చెబుతుంది పూజా.



# తిరుపతి, నెల్లూరు, కర్నూలు, కడప




## అనంత ఎంటర్ప్రైజెస్ బ్యాటరీ క్లినిక్ దినదినాభివృద్ధి చెందాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్బి అంజాద్బాష

### కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



**కడప, వార్తావళి, సెప్టెంబర్ 26 :** శ్రీ అనంత ఎంటర్ప్రైజెస్ వారు ఏర్పాటు చేసిన బ్యాటరీ క్లినిక్ దినదినాభివృద్ధి చెందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్బి అంజాద్బాష, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, పేర్కొన్నారు. శనివారం ఆర్టీసీ కాలనీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అనంత ఎంటర్ప్రైజెస్ బ్యాటరీ క్లినిక్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ఎస్ బి. అంజాద్బాష, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా నూతన టెక్నాలజీతో బ్యాటరీ క్లినిక్, ను ప్రారంభించడం జరిగిందన్నారు. క్లినిక్ అంటే ముఖ్యంగా హాస్పిటల్ మాత్రమే గుర్తుకు వస్తాయన్నారు. నేడు అన్ని పాత బ్యాటరీలకు సంబంధించి బ్యాటరీ క్లినిక్ ద్వారా బ్యాటరీ రీ జనరేషన్ చేసి బ్యాటరీ యొక్క జీవిత కాలాన్ని పెంచడం జరుగుతుందన్నారు. బ్యాటరీ కాలపరిమితి, చార్జింగ్ అయిపోయిన తర్వాత వారంటీ వరకు మాత్రమే కంపెనీ రెస్పాన్స్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అనంత ఎంటర్ప్రైజెస్ అధినేత దినేష్ రెడ్డి, వైయస్ఆర్ సీపీ నాయకులు మాధవరెడ్డి, రాజు, 12 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి శివ కోటి రెడ్డి, 31 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అజ్మతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై మెరుపు దాడులు



**పెడన, వార్తావళి, సెప్టెంబర్ 26 :** జిల్లా ఎస్పీ శ్రీ రవీంద్రనాథ్ బాబు ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు జిల్లాలో నాటు సారా ఏరివేత లక్ష్యంగా దాడులు నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు తెల్లవారుజాము నుండి లా అండ్ ఆర్డర్, ఆర్మడ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, మహిళా పోలీసులు, జిల్లా ఎస్పీ శ్రీ ఎం రవీంద్రనాథ్ బాబు ఐపీఎస్ గారు, ఎస్.ఇ.బి ఏఎస్పి వకుల్ జిందాల్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో పెడన, మండల లోని దక్షిణ తెలుగు పాలెం గ్రామంలో పంట పొలాలు, మల్లె తోటల్లో, భూమిలో దాచి ఉంచిన నాటుసారా నిల్వల కోసం జల్లెడ పట్టిన పోలీసులు ఈ దాడులలో దాదాపు బందరు సబ్ డివిజన్ నుండి 160 మంది పోలీసు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు ఎస్పీ గారు ఆ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ కొంతకాలంగా దక్షిణ తెలుగు రావు పాలెం గ్రామంలో నాటుసారా తయారు చేస్తున్నారని సమాచారం మేరకు ఈ కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నిర్వహించిన ఈ కార్యక్రమంలో 15 వేల లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, 70 నాటు సారా తయారీ కి ఉపయోగించే పాత్రలను, 200 కిలోల బెల్లాన్ని, 1,000 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం యొక్క దశలవారీ మద్యపాన నిషేధం లో భాగంగా ప్రజలందరూ స్వచ్ఛందంగా నాటు సారా రహిత సమాజ నిర్మాణం కోసం పాల్గొనాలని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ ప్రేరణ కుమార్ గారు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి ధర్మేంద్ర గారు బందరు రూరల్ కొండయ్య గారు, చిలకలపూడి వెంకట నారాయణ గారు, వెంకటేశ్వరరావు గారు, ఇనగుదురు శ్రీనివాసరావు గారు, మరియు సబ్ డివిజన లు గూడూరు ఎస్సై దుర్గా ప్రసాద్ గారు, పెడన ఎస్సై మురళి గారు, బంటుమిల్లి ఎస్ఐ గారు, కృత్తివెన్ను ఎస్ ఐ రవి చంద్ర కుమార్ గారు సిబ్బంది పాల్గొన్నారు.

## జోరువానలో వృత్తి ధర్మాన్ని నిర్వహించిన కానిస్టేబుల్



**మచిలీపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** జోరువానలో వృత్తి ధర్మాన్ని నిర్వహించిన కానిస్టేబుల్-982. శ్రీనివాసును సత్కరించిన జిల్లా ఎస్పీ శ్రీ ఎం రవీంద్రనాథ్ బాబు ఐపీఎస్ గారు హనుమాన్ జంక్షన్ కూడలి వద్ద నిరంతరం వాహన రాకపోకలతో రద్దీగా ఉంటుంది. అక్కడ విధులు నిర్వర్తించే సిబ్బంది మాత్రం ఏమరుపాటుగా ఉన్నా భారీగా వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడి స్తంభించిపోయాయి అవకాశం ఉన్న ప్రాంతం. హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్- 982 డి. శ్రీనివాసు 25.09.2020 వ తేదీ సాయంత్రం జంక్షన్ కూడలి వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో, అనుకోకుండా ఒక్కసారిగా వర్షం ప్రారంభం కావడంతో, ఏమాత్రం వెను తిరగకుండా జోరు వానలో తడుస్తూనే ,వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ఎంతో నిబద్ధతతో విధులు నిర్వర్తించాడు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న జోరువాన, క్షణం ఆలస్యం చేస్తే భారీగా నిలిచిపోయే ట్రాఫిక్, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విధినిర్వహణలో నిమగ్నమై కానిస్టేబుల్ చూపిన చొరవ కు, రాష్ట్ర హెూం శాఖ మాత్యులు శ్రీమతి మేకతోటి సుచరిత గారు, రాష్ట్ర డిజిపి శ్రీ గౌతమ్ సవాంగ్ ఐపిఎస్ గారు సామాజిక మాధ్యమం వేదికగా కానిస్టేబుల్ యొక్క సేవకు అభినందనలు తెలుపగా, ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ ఎం రవీంద్రనాథ్ బాబు ఐపీఎస్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో దుశ్శాలువతో సత్కరించి, తను చేసిన సేవకు ప్రోత్సాహకంగా నగదు రివార్డును అందజేసి అభినందనలు తెలిపారు.

## ఏపీలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలకు ఏర్పాట్లు



అక్టోబరు 4న ఆదివారం రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం నగరాల్లోని 68 పరీక్షా కేంద్రాల్లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కు సంబంధించి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ వ్రాత పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగు తోందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(పొలిటికల్) ప్రవీణ్‌ప్రకాశ్ తెలిపారు. ఈ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా సంబంధిత జిల్లాల కలెక్టర్లు కోఆర్డినేటింగ్ సూపర్‌వైజర్ అధికారులుగాను విశాఖపట్నం, విజయవాడ కేంద్రాల్లో ఇద్దరు చొప్పున సీనియర్ ఐఏఎస్ అధికారులు, తిరుపతి, అనంతపురం కేంద్రాల్లో ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారిని పరిశీలకునిగా నియమించడం జరిగిందన్నారు. వ్రాత పరీక్షలకు మొత్తం 30,199 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. పరీక్షలు జరిగే రోజున ఉదయం 9.30 నుండి 11.30గంటల వరకూ మరలా మధ్యాహ్నం 2.30 నుండి 4.30గంటల వరకూ రెండు సెషన్లలో జరిగే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ వ్రాత పరీక్షలకు హాజరు కాబోయే అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందు ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష ప్రారంభానికి 10నిమిషాల ముందు ఆయా పరీక్షా కేంద్రాల గేటులను మూసివేయడం జరుగుతుందని అనంతరం అభ్యర్థులను లోనికి అనుమతించరని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి బ్యాగులు, మొబైల్ ఫోన్లు, ఐటి సంబంధిత వస్తువులు, ఇతర ఎలక్ట్రానిక్, కమ్యునికేషన్ సంబంధిత వస్తువులు అనుమతించరని పేర్కొన్నారు.

కరోనా మహమ్మారి నేపధ్యంలో పరీక్షకు హాజరయ్యే ప్రతి అభ్యర్థీ విధిగా మాస్క్ లేదా ఫేస్ కవర్ ధరించి మాత్రమే పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల ప్రాంగణాలు, ప్రవేశ ద్వారాలు, పరీక్షా హాలుల్లోని టేబుళ్ళు, కుర్చీలు, వాష్ రూమ్‌లు, మరుగుదొడ్లను పూర్తిగా శానిటైజ్ చేయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రతి పరీక్షా హాల్ వద్ద శానిటైజర్, ఫేస్ మాస్క్, గ్లౌజులు అందుబాటులో ఉంచేలా ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. అదే విధంగా పరీక్షా హాల్లో అభ్యర్థులు మధ్య 2 చదరపు మీటర్ల భౌతిక దూరం ఉండే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్టు ప్రవీణ్‌ప్రకాశ్ తెలిపారు.



గుంటూరు జిల్లా శావల్యాపురం మండలం కనమర్లపూడి వద్ద లారీ - కారు ఢీ.. ఇరువురు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.
- వార్తావళి, గుంటూరు

## ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్‌కి ఉదయగిరి విద్యార్థి ఎంపిక



**నెల్లూరు సెప్టెంబర్ 26 వార్తావళి:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉదయగిరివిద్యార్థి అయిన వైయస్సార్సిపి పట్టణ నాయకులు షేక్ దస్తగిరి మేన ల్లుడు షేక్ షోయబ్ ఎంపికఅయ్యాడు. ఇతనిని ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఆదాయపు పన్ను (ఇన్కమ్ టాక్స్) కు ఎంపిక కావటం తో ప్రభుత్వం శిక్షణఅందిస్తుంది శిక్షణ అనంతరం ఆదాయపు పన్ను అసిస్టెంట్ కమిషనర్ గా నియమిస్తారని ఇతను ఎటువంటి కోచింగ్ లేకుండా మొట్టమొదటిసారిగా సివిల్ సర్వీస్ రాసి సెలక్ట్ కావడం జరిగిందని ఉదయగిరి పట్టణంలో మొట్టమొదటిసారిగా సివిల్ సర్వీస్ కు ఎంపిక కావడం ఈ పట్టణ ప్రజల కు గర్వ కారణం గా ఉందంటూ స్థానికులు మిత్రులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. షోయబ్ ను పలువురు అభినందించారు. ఈ ప్రాంత యువత కు ఆదర్శం అంటూ కొనియాడారు తల్లి దండ్రులు అయిన గౌస్ బాషా రజియాలను అభినందించారు.

## నన్నపనేని రాజకుమారికి గాయాలు



**గుంటూరు, వార్తావళి, సెప్టెంబర్ 26:** టీడీపీ సీనియర్ మహిళా నేత, శ్రీమతి నన్నపనేని రాజకుమారికి గాయాలయ్యాయి. తెనాలిలోని ఆమె నివాసంలో కాలు జారి కింద పడ్డారు. దీంతో నన్నపనేని తలకు గాయమైంది. కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చెకప్ అనంతరం ఇంటికి చేరుకుని డాక్టర్ల పర్యవేక్షణలో నన్నపనేని చికిత్స పొందుతున్నారు. మరోవైపు టీడీపీ నేతలు.. నన్నపనేని ఆరోగ్యంపై కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆరా తీస్తున్నారు.

## అంతర్జాతీయ పర్యాటక హబ్‌గా ఆంధ్ర ప్రదేశ్

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 26:** రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక హబ్ గా తీర్చిదిద్దుతామని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తగిన వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. పొడవైన సముద్రతీరం, సుందరమైన బీచ్ లు, అడవులు, కొండలు విహారస్థలాలు, దేవాలయాలు ఉన్నాయన్నారు. వీటన్నింటినీ ఉపయోగించుకొని ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, టెంపుల్ టూరిజం లో పెట్టుబడులను ఆహ్వానించవచ్చు అన్నారు. వివిధ పర్యాటక ప్రదేశాలలో 12 స్టార్ హోటళ్లను ప్రైవేట్ పబ్లిక్ భాగస్వామ్యంలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు ఇప్పటికే టూరిజం ఫెస్టివల్స్ ఏర్పాటు చేస్తున్నామని రానున్న కాలంలో మరిన్ని ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. నదులు, సరస్సులు, రిజర్వాయర్లలో సురక్షిత బోటు విహారం కొరకు 9 కమాండ్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామన్నారు. పర్యాటక ప్రదేశాలలో మరింత అభివృద్ధి చేయడం, టూరిజం యాప్ ద్వారా అవగాహన కల్పిస్తూ యాత్రికులను ఆకర్షించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కరోనా రాష్ట్రంలో పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం చూపించింది అన్నారు. కరోనా వైరస్ తగ్గుముఖం పట్టి నందున ఇప్పుడిప్పుడే పర్యాటక రంగాన్ని మామూలు స్థితికి తీసుకు వస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో 30 శాతం దేశాలు పర్యాటక రంగం పైన ఆధారపడి ఉన్నాయని, మన దేశంలో కూడా కేరళ, గోవా వంటి రాష్ట్రాలు పర్యాటకరంగం ద్వారా ఎక్కువగా ఆదాయం పొందుతున్నాయని వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రంలో వివిధ టూరిజం ప్రాజెక్టులను పబ్లిక్ ప్రైవేటు పార్ట్నర్ షిప్ లో అభివృద్ధి చేసేందుకు పథకాలను, ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. విశాఖ నగరం, జిల్లాలో పర్యాటక ప్రాంతాల సందర్శన రంగంలో అభివృద్ధి చేయడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని గుర్తించామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల సందర్శన, యాత్రా స్థలాల సందర్శన, విహారస్థలాలు చారిత్రక ప్రదేశాలు హస్తకళల విభాగాలను కలిపి ఒక ప్యాకేజీ గా చేస్తామని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. ఈ సమావేశంలో టూరిజం శాఖ రీజనల్ డైరెక్టర్ రాంప్రసాద్, డి వి ఎం ప్రసాద్ రెడ్డి, టి ఐ ఓ పూర్ణిమా దేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల డాక్యుమెంటేషన్ రికార్డులను భద్రపరచాలి

### ఆర్.ఓ.ఎఫ్.ఆర్. జిల్లా స్థాయి సమావేశంలో ఆదేశించిన జిల్లా కలెక్టర్ వినయ్ చంద్



విశాఖపట్నం,సెప్టెంబరు,26: రెవెన్యూ, ఫారెస్టు శాఖలు గ్రామాలకు సంబంధించి డాక్యుమెంటేషన్ రికార్డులను భద్రపరచాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. జి.వి.ఎం.సి. సమావేశ మందిరంలో ఆర్.ఓ.ఎఫ్.ఆర్. జిల్లా స్థాయి సమావేశంను ఆయన నిర్వహించారు. గ్రామాల్లో ఎవరు భూములు ఇచ్చారో వారి పాస్ బుక్ లు, టైటిల్ డీడ్స్, వారి ఫోటోలు రికార్డులలో భద్రపరచి ఉంచుకోవాలన్నారు. ప్రొసీజర్ ప్రకారం అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. డాక్యుమెంటేషన్ ను రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలు భద్రపరచాలని సూచించారు. గ్రామ సచివాలయం, తహసిల్దార్, ఆర్.డి.ఓ., సంబంధిత కార్యాలయాల్లో డాక్యుమెంటేషన్ నఖలు, ఫోటోలు పక్కాగ ఉండాలని ఆదేశించారు. ఏజెన్సీ పరిధిలోని ఆయా మండలాల్లో ఆర్.ఓ.ఎఫ్.ఆర్.కు సంబంధించి మండలాల వారీగ ఎంతెంత భూములు ఉన్నాయో ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటేశ్వర్ కలెక్టర్ కు వివరించారు. అనకాపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో దేవరాపల్లి, వి. మాడుగుల, చీడికాడ మండలాల్లో ఓ.ఆర్.ఎఫ్.(ఔట్ సైడ్ రిజర్వ్ ఫారెస్ట్) రిజర్వ్ ఫారెస్ట్ భూములు గూర్చి అనకాపల్లి ఆర్డిఓ సీతారామారావు వివరించారు. నర్సీపట్నం డివిజన్ లో ఆయా మండలాల్లోని ఓ.ఆర్.ఎఫ్.(ఔట్ సైడ్ రిజర్వ్ ఫారెస్ట్), రిజర్వ్ ఫారెస్ట్ భూములు గూర్చి సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలియజేశారు. ఈ సమావేశములో జిల్లా జాయింట్ కలెక్టర్ వి. వేణుగోపాల్ రెడ్డి, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటేశ్వర్, నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, పాడేరు సబ్ కలెక్టర్ శివజ్యోతి, డి.ఎఫ్.ఓ.లు అనంత శంకర్, వినోద్ కుమార్, విజయనగరం డి.ఎఫ్.ఓ. సచిన్, అనకాపల్లి ఆర్.డి.ఓ. సీతారామారావు, సంబంధిత తహసిల్దార్లు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాకాణికి ఘన స్వాగతం



**నెల్లూరు, వార్తావళి, సెప్టెంబర్ 26 :** నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, టి.పి. గూడూరు మండలం, వరిగొండ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తాండ్ర జయరామయ్య 100 కుటుంబాలతో కలిసి సర్వేపల్లి శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు సోమిరెడ్డి రైతుల గురించి పట్టించుకోకుండా మిల్లర్ల దగ్గర ముడుపులు మింగి, రైతుల నడ్డి విరిచి ఈ రోజు కష్టపడి పనిచేస్తున్న నాపై విమర్శలకు దిగడం ఆయన ఓర్వలేనితనానికి నిదర్శనం. ఐదు సార్లు ప్రజల చేత తిరస్కరింపబడిన సోమిరెడ్డి రాజకీయ నాయకుడు కాదు, ప్రజా సేవకుడు కాదు, కేవలం పొలిటికల్ బ్రోకర్ మాత్రమే. సోమిరెడ్డి గ్రామాల్లో తిరుగుతూ ఉంటే ఎక్కడ తగలబెడుతాడోనని ఫైరింజన్ వాళ్లకు ఫోన్ చేసి అప్రమత్తం చేయాల్సిన పరిస్థితి. సోమిరెడ్డి మంత్రిగా ధాన్యం కొనుగోలు పేరిట అనేక రకాల ఉత్తర్వులు ఇచ్చి వాటి ద్వారా మిల్లర్లు, దళారులు లాభపడే విధంగా మేలు కలుగజేసి, వాళ్ల దగ్గర చిల్లర దండుకున్న నీచ సంస్కృతి కలవాడు. సోమిరెడ్డి లాగా షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులను అమ్ముకోవడం, నమ్మిన వారిని మోసం చేయడం, నోటికి వచ్చినట్లు మాట్లాడడం, విమర్శలు చేయడం ఎవరితరం కాదు. సోమిరెడ్డి నోరు, ఒళ్ళు అదుపులో పెట్టుకోకుండా ఇతరులపై విమర్శలు చేస్తే ఊరుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరు. రైతులు కరోనాతో అష్టకష్టాలు పడుతుంటే, అధికారంలో ఉన్నప్పుడు నీరు-చెట్టు,రైతు రధం లాంటి అవినీతి పథకాలలో అంతులేని అవినీతికి పాల్పడి దిగమింగిన సోమిరెడ్డి, అధికారం కోల్పోయాక అంధకారంలో ఉండి, ఇప్పుడు బయటకు వచ్చి మా పై విమర్శలు చేయడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం. రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతులకు అండగా నిలిచి రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయించి, రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం. సోమిరెడ్డి లాంటి బ్రోకర్, బఫూన్, రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయించిన మాపై విమర్శలు చేయడం చేయించడం హాస్యాస్పదమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులుగా చేరడానికి ముందుకు వచ్చిన వారందరికీ నా అభినందనలు తెలియజేస్తూ, పార్టీలో చేర్పించడానికి కృషి చేసిన వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.




# అనకాపల్లి పట్టణంలో రోడ్లు అభివృద్ధి పనులు సత్వరం చేపట్టాలి

### సిద్దార్ధ అసోసియేషన్, అధ్యక్షులు. బల్లా నాగభూషణం డిమాండ్



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 26 :** స్టానిక సిద్దార్ధ సోషల్ సర్వీస్అండ్కల్చరల్ అసోసి యేషన్.. అధ్యక్షులు..బల్లా నాగభూషణము అనకాపల్లి పట్టణంలో గల వివిధ రోడ్ల ను వెడల్పు చేసి పట్టణ ప్రజల,వాహన దారుల ఇబ్బందులను పరిష్కరించ వలసిన భాధ్యతను గుర్తు చేస్తూ...స్టానిక ప్రజాప్రతినిధులు... జి.వి.ఎం.సి. అధికారులు.. ఆర్.డి.ఓ.గారు.. టౌన్ ప్లానింగ్ అధికారులు..మరియు జిల్లా కలెక్టర్ గారు ఈ పై సమస్యలను దృష్టి లో పెట్టుకొని అనకాపల్లి పట్టణ ప్రాంతాల్లో ఇరుకుగా ఉన్న రోడ్లును అవసరమైనంత మేరకు వెడల్పు చేసి పట్టణ జనాభాకు అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టి మా అనకాపల్లి అభివృద్ధికి దోహద పడాలని బల్లా నాగభూష ణము డిమాండ్ చేశారు..ముఖ్యముగా క్రిందటి ప్రభుత్వం కూడా తూతూ మంత్రముగా కొన్ని చోట్ల జి.వి.ఎం.సి.అధికారుల సూచన మేరకు కాకుండా ప్రజా ప్రతినిధుల జోక్యంతో వారి ఇష్టానుసారం..కొంత,మేర మాత్రమే పూర్తి సౌలభ్య యోగము కాని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల నిరాదరణకు గురవటం అందరికీ తెలిసిన నిజం..ఇప్పటికైనా మా పట్టణ జనాభాకు అనుగుణంగా రోడ్లు..ఇతర రవాణా మార్గాలను సత్వర చర్యలు చేపట్టి అభివృద్ధి చేయవలసినది గా డిమాండ్ చేస్తూ బల్లా నాగభూషణము ఈ ప్రకటనలో తెలియ చేసారు.

## భారత మాజీ ప్రధాని, డాక్టర్ మన్మోహన్ సింగ్ 88వ జన్మదిన వేడుకలు




**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 26 :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్ చార్జ్ ఐ.ఆర్.గంగాధర్ బర్త్ డే కేక్ కట్ చేసారు.ఈ సందర్బంగ గంగాధర్ మాట్లాడుత్తు 2004 నుండి 2014 వరకు దేశ ప్రధానిగ వ్యవహరించి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ప్రపంచ దేశాలతో భారత్ పోటీ పడే స్థాయికి తీసుకు వచ్చారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ పాలనలో మెరుగుపడిన ఆర్థిక వ్యవస్థ నేడు బిజెపి పాలనలో ప్పుర్తిగ తుడిచిపెట్టుకు పోయిందని విమర్శించారు.పరిపాలన అంటే మతం,కులం రెచ్చగొట్టడం కాదని గంగాధర్ అన్నారు.దేశ ప్రయ్జెజనాలను కాపాడటంలోను,భవిష్యత్ తరాలకు మార్గదర్శిగ ఉండటంలోను మన్మోహన్ సింగ్ గొప్ప ఉదాహరణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి తుట్టా రమణ,జిల్లా కాంగ్రెస్ బి.సి సెల్ నాయకుడు గౌరీపట్నపు గున్నబాబు, యుత్ కాంగ్రెస్ నాయకులు యల్లపు ర్జుషేష్, స్జురిశెట్టి దిలీప్ కుమార్ ,గునుక్జురి జగపతి పాల్గొన్నారు.

# దళితులపై గ్రామ బహిష్కరణ అమానుషం



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 26 :** ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో, స్థానిక శ్రీరామ్ నగర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, విశాఖ జిల్లా రావికమతం మండలం ,గుమ్మలపాడు గ్రామంలో అగ్రవర్ణాల వారు, దళితులను గ్రామ బహిష్కరణ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు నిరసన తెలియజేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్టా చిన్నియాదవ్ మాట్లాడుతూ, రావికమతం మండలంలో ఒక దళిత వర్గానికి చెందిన యువతిని అగ్రవర్ణాలు కు చెందిన యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు అనే కోపం తో అగ్రవర్ణాలవారు రాద్ధాంతం చేసి దళితులపై దాడులు చేయడం అటవిక చర్య అని ,ప్రజా స్వామ్య దేశంలో స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచినా ఈ రోజులలో కూడా దళితులను గ్రామ బహిష్కరణ చేయడం అమానుషం అని, అసలు దళితులను గ్రామ బహిష్కరణ చేసే అధికారం అగ్రవర్ణాల వారికి ఎవరిచ్చారని ధ్వజ మెత్తారు, తక్షణమే ప్రభుత్వం స్పందించి బహిష్కరణకు గురైన దళితుల కు రక్షణ కల్పించి అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. అంబేద్కర్ సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ బండి అప్పారావు మాట్లాడుతూ, దళితులను గ్రామ బహిష్కరణ చేయడం ఘోరమైన చర్య అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ,దీనికి కారణమైన వారు ఎంత పెద్ద వారైనా సరే కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఎవరు ఇటువంటి దుచర్యలకు పాల్పడకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు మట్టా కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవింద్ రాజు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకుడు కొమ్మూర్తి నారాయణ, ఎస్సీ సంఘం నాయకుడు సారికి సన్యాసిరావు, పట్టణ యాదవ సంక్షేమ సంఘం నాయకుడు పల్లా సత్య అప్పారావు, గౌరీ సంఘం నాయకుడు దాడి గణేష్, ఎస్సీ సంఘం నాయకుడు నలమాటి కొండలరావు, ఎస్సీ సంఘం యువజన నాయకులు సారిక ఈశ్వరరావు, అజయ్ బాబు ,రూపేష్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగుల సిపిఎస్ హామీని నిలబెట్టుకోవాలి

### ఎంఎల్సి బుద్ధ నాగ జగదీశ్వరరావు



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 26 :** జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్రలో బహిరంగ సభలో వాడవాడలా పల్లె పల్లి కి వెళ్ళినప్పుడు అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేసి తీరుతామని జగన్ రెడ్డి మాటలు చూస్తుంటే కోటలు దాటయి అడుగులు చూస్తుంటే గడప అయినా దాటలేదని శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల డిమాండ్ అడుగుతుంటే కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారు ఇదేనా మీ పారదర్శకత అని జగదీష్ ప్రశ్నించారు అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆమలని వాయిదాల మీద వాయిదాలు వేసుకొంటూ వెళ్తున్నారని ఇప్పటికీ అమలు కు నోచుకోలేదు సుమారు నాలుగు బకాయిలు ఉన్న దానిపైన కూడా ఇప్పటికీ ఒక నిర్ణయం తీసుకోలేదు తక్షణమే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు ఉద్యోగ ఉపాధ్యాయుల ఆరోగ్యశ్రీ కార్డు లకు ఏమైనా విలువ ఉపయోగం ఉందా? రాష్ట్ర వ్యాప్తంగా కరోనా వైరస్ సమయములో కూడా కరోనా సోకిన ఉద్యోగులకు కార్పొరేట్ ఆస్పత్రిలో గేటు వద్ద నుండి వైద్యం ఇవ్వడానికి అనుమతి ఇవ్వటం లేదు ఉద్యోగుల నుండి ప్రతి నెల వాయిదాలు ఉద్యోగుల నుండి ఆరోగ్య పథకానికి లక్షలు ఖజానాకు జమ అవుతున్నాయి టీచర్ బదిలీలన చేపడతామని ఇప్పటికే మూడు సార్లు సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రకటన చేసి సదరు దస్త్రం కదలక పోవడం దుర్మార్గమని నాగ జగదీష్ అన్నారు.

## సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు నిధులు ఇచ్చి ఆదుకోవాలి

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన.లక్ష్మణ డిమాండ్

**మునగపాక, వార్తావళి, సెప్టెంబర్ 26 :** మునగపాక మండలంలో ఉమ్మలాడ గ్రామంలో దుర్గదేవి తాపీ పనివారుసంఘం(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో భవన నిర్మాణకార్మికులు నిరసనతెలిపారు కార్మికులను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి కోన.లక్ష్మణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో 1350 కోట్ల రూపాయలు డిపాజిట్లు ఉన్నాయన్నారు. ఈ నిధి నుండి భవన నిర్మాణ కార్మికుల ను ఆదుకునే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కరోనా నేపథ్యంలో పనులు లేక అల్లాడుతున్న కార్మికులను ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా సహాయం చేస్తానని ఉన్నటువంటి స్కీమ్ ద్వారా ప్రతి ఒక్కరికి తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికడతామనే పేరుతో కృత్రిమ కొరతను సృష్టించారని పేర్కొన్నారు. దీంతో నిర్మాణ రంగం పూర్తిగా స్తంభించి పోయిందన్నారు. కార్మికులకు పని దొరకక ఇల్లు గడవడం కష్టంగా మారిందన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇసుకను అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా కట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అండగా పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు బిల్డింగ్ కార్మికులను ఏ ఒక్క రూపాయి కూడా ఆర్థిక సహాయంగా రాష్ట్ర ప్రభుత్వం గాని కేందప్రభుత్వం




చేయలేదన్నారు, సంక్షేమబోర్డు నిధులను యితర శాఖలకు రూ450 కోట్లను మళ్ళిస్తు ప్రభుత్వం జారీ చేసిన జీవోనెంబర్ 17,రద్దు తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు శరగడం. సుబ్రహ్మణ్యం, కాండ్రేగుల. రామఅప్పారావు, నాయకులు మద్దాల. రాము, మొల్లేటి. ఈశ్వరరావు, బాబూరావు, బుద్ధ.శ్రీనువాసరావు, మహాలక్ష్మి నాయడు పాల్గొన్నారు.



నర్సీపట్నం ఎమ్మెల్యే గారు శ్రీ పెట్ల ఉమాశంకర్ గణేష్ని పుత్తడి గైరంపేట పేట పంచాయితీ సమస్యలపై కలిసిన గిరిబాబు గారు మరియు పత్తి రమణ.

– వార్తావళి, నర్సీపట్నం

## డిప్యూటీ తహసీల్దార్గా సత్యన్నారాయణ

**మాడుగుల, వార్తవళి సెప్టెంబరు 26 :** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్గా సత్యన్నారాయణ శనివారం ఉదయం బాద్యతలు చేపట్టారు. అయితే ఇప్పటి వరకు ఆ స్థనంలో పనిచేసిన సీహెచ్ నాగమ్మ ఇదే మండలంలో సివిల్ సప్లయ్ డీటీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అయితే సివిల్ సప్లయ్ డీటీగా ఇప్పటి వరకు పనిచేసిన సత్యన్నారాయణను కూడా మాడుగుల డిప్యూటీ తహసీల్దార్గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సత్యన్నారాయణ బుదవారం బాద్యతలు చేపట్టగా, నాగమ్మ సివిల్ సప్లయ్ డీటీగా జ్వాయినింగ్ అవుతూ డీఎస్ఓకి రిపోర్టు అయ్యింది.

# ఎస్.పి.బాలుకు ఘనంగా నివాళులు



**మాడుగుల, వార్తవళి సెప్టెంబరు 26 :** తానుపాడినపాట వింటే చాలు మధురానుభూతి కలుగుతుంది. అలా అన్నమయ్య చిత్రం వంటి మరెన్నో చిత్రాలలో పాటలను అలపించిన గాయకులు ఎస్పీ బాలసుబ్రమణ్యం మృతి తీరని లోటని, అలాంటి మహాగాయకుడు తిరిగిరాని లోకానికి వెళ్ళిపోయారని, తిరిగిరాని లోకానికి చేరుకున్న ఆయన ఆలపించిన మధురమైన పాటల జ్ఞపకాలు మాత్రం చెరగనివిగా మిగిలే ఉంటాయని పలువురు అభిమానులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శనివారం ఉదయం మాడుగుల బస్టాండ్ వద్ద ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం చిత్ర పటం వద్ద ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు, తమిళం, కన్నడం వంటి ఎన్నో బాషల్లో నలభై వేలకు పైగా పాటలు పాడి దేశ ప్రజానికం మనసులను దోచుకున్నారని అన్నారు. దేశం గర్వించే విధంగా ఎన్నో అద్భుతమైన పాటలను అలపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో దంగేటి సూర్యారావు, గౌరీపట్టపు త్రినాథరావు, దాస్, రామధర్మజ, వెంకటేష్, శ్రీనాధు శ్రీనువాసరావు, పెరుమాళ్ల వెంకట్రావు, మండల వాసు, కోట్ని వరహాలరాజు, భీముని జగన్నాథరావు, గౌరీపట్టపు జగన్నాథరావు, ఆర్.కె, మానేపల్లి కృష్ణ, పుట్టా బలరామ్, లకిడపు రాజు, జాంటీ తదితరులు ఉన్నారు.



విశాఖ స్టీలుప్లాంట్లో గూడ్స్ వ్యాగన్ డీకొని పూర్ణచందరావు అనే స్టీలుప్లాంట్ జనరల్ ఫోర్ మేన్ ఉద్యోగి మృతి చెందాడు. రైల్వే క్రాసింగ్ ట్రాఫిక్ సిగ్నల్ సెక్షన్ వద్ద ఘటన చోటు చేసుకుంది.

– వార్తావళి, గాజువాక

# సిహెచ్ నాగపురంలో పౌష్టికాహార వారోత్సవాలు



**నర్సీపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 26 :** అంగన్వాడీ కేంద్రంలో ఈ రోజు బాలింతలకు గర్భిణీలకు వైయస్సార్ పోషణ కార్యక్రమాలు నిర్వహించారు.ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బాలాఅమృత్రం వైసీపీ నాయకులు రఘురామ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు యలమంచిలి రఘురామ్ సచివాలయ హెల్త్ అసిస్టెంట్ సత్యవతి ఆశా వర్కర్స్ అంగన్వాడీ కార్యకర్తలు బాలింతలు గర్భిణీలు పాల్గొన్నారు.

# పిల్లలకు బియ్యం గుడ్లు పంపిణీ



**గాజువాక, వార్తావళి, సెప్టెంబర్ 26 :** గాజువాక జీవీఎంసీ 73 వ వార్డు సింహగిరి కాలనీ–2 అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మరియు జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ పిల్లలకు .బియ్యం. గుడ్లు .చెక్కిళ్లు. పోషక ఆహారాన్ని వార్డ్ సచివాలయం ఆఫీస్ నందు వార్డ్ అడ్మిన్ సెక్రటరీ కె. దేవి ప్రసాద్ అధ్యక్షతన లో ముఖ్యఅతిథిగా వార్డు వైసీపీ అభ్యర్థిని భూపతి రాజు సుజాత పాల్గొని వారి చేతుల మీదుగా పిల్లలకు పోషకాహారం. రేషన్ కార్డులు పంపిణీ చేశారు...ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి సుజాత మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద ద్వారా పిల్లలకు పోషకాహారాన్ని పంపిస్తున్న అందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు అని ఆమె అన్నారు. అలాగే ఈ పథకాలన్నింటినీ ప్రతి ఇంటికి చేరే విధంగా చేస్తున్న సచివాలయం వాలంటరీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు అని ఆమె పేర్కొన్నారు... అనంతరం సచివాలయం సిబ్బంది మాట్లాడుతూ ( కోవిడ్ 19) కారణంగా స్కూలు మూతపడిన దగ్గరనుంచి చి పిల్లలు పోషక ఆహారం అందించాలనే మంచి సంకల్పంతో మన సీఎం జగన్ మోహన్ రెడ్డి , జగనన్న గోరుముద్ద పథకం ద్వారా పిల్లలకు ఆహారం వారి ఇంటి వద్దకే అందించే దిశలో మా సచివాలయం , వాలంటరీ వ్యవస్థ ద్వారా అర్హులైన వారి ఇంటికి పంపించాలని ఈ కార్యక్రమం ప్రారంభించారని వారు పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, సోనీ, వరలక్ష్మి, మరియు సచివాలయం సిబ్బంది. వాలంటరీలు పాల్గొన్నారు.





పంజాబ్తో మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ మెయింటైన్ చేసినందుకు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ విరాట్ కోహ్లీకి భారీ జరిమానా పడింది. బౌలింగ్ పూర్తి చేయడానికి ఎక్కువ సమయం తీసుకోవడంతో అతడికి రూ.12 లక్షల జరిమానా విధిస్తూ మ్యాచ్ రిఫరీ నిర్ణయం తీసుకున్నారు. ఇదే విషయాన్ని ఐపిఎల్ కూడా ఒక ప్రకటనలో వెల్లడించింది.



జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరు అయినా నిధులు వినియోగంతో ఏలూరు నియోజకవర్గం రూపు రేఖలు మారనున్నాయి. రోడ్లు, డ్రైన్ల, సెంటర్ పార్కింగ్, సెంటర్ లైటింగ్ వంటి పనులను వేగవంతం చేయడానికి ఏపి డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని ప్రత్యేకంగా ద్రుష్టి కేంద్రీకరించారు. ఏలూరులోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం మునిసిపల్ కార్పొరేషన్, పంచాయతీ రాజ్, రెవిన్యూ అధికారులతో మంత్రి ఆళ్ల నాని సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏలూరు మునిసిపల్ కమీషనర్ డి చంద్రశేఖర్, పి పిల్లా హరిబాబు, రాఘవులు, మనోజ్, పంచాయతీ రాజ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

– వార్తావళి, ఏలూరు

## శ్రీశైలానికి జలకళ





**కర్నూలు, వార్తావళి, సెప్టెంబర్ 26 :** శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు మూడు గేట్లు 10 అడుగుల మేర ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేశారు.ప్రస్తుతం ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో 1,53,607 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో1,14,542 క్యూసెక్కులుగా ఉంది. అలాగే పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుత నీటిమట్టం 884.70 అడుగులకు చేరింది.పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలకు గాను.. ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 213.8824 టీఎంసీలుగా నమోదు అయ్యింది. మరోవైపు కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.




పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా 22వార్డ్లో 214, 215 బూత్ కమిటీ వాలతో కలసి నివాళులు అర్పించాడం జరిగింది. పి.వి.ఎన్.మాధవ్ గారు, దుర్గారాజు గారు, శ్రీనివాస్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

– వార్తావళి, విశాఖపట్నం

# విశాఖపట్నం వార్తలు

## మానవ సేవే మాధవ సేవ




**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 26:** మానవ సేవే మాధవ సేవగా ఎల్లవేళలా భావిస్తానని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. ఈ రోజు 32వ వార్డు పరిధిలోని అల్లిపురం చలువతోటకు చెందిన నలభైఒక్క సంవత్సరాల కొన్న క్రాంతికిరణ్ కుమార్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందిన కారణంగా సదరు కుటుంబానికి అంతిమ సంస్కారాల నిమిత్తం నాగరాజు ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుంచి పేదలకు సహాయపడుతున్నానని భవిష్యత్తులోకూడా తన సహాయాన్ని కొనసాగిస్తానని చెప్పారు. అవకాశమున్న ప్రతి ఒక్కరూ పేదలకు సహాయం చెయ్యాలని నాగరాజు కోరారు.



శనివారం పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమిలిపట్నం లో డైట్ కాలేజీ నుండి నరసింహస్వామి దేవాలయం వరకు రూ. 75 లక్షలతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.
-అర్జా రాజేష్, వార్తావళి ఫోటోగ్రాఫర్ భీమిలి

## సచివాలయ పరీక్షలకు ఏడవ రోజు 74 శాతం హాజరు

**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, సెప్టెంబర్ 26:** సచివాలయాల్లో నియామకాలకు శనివారం రాత పరీక్షలకు 74 శాతం అభ్యర్థులు హాజరయ్యారు. ఈరోజు పరీక్షలకు 460 మంది హాజరు కావలసి వుండగా 337 మంది హాజరుకాగా, 123 మంది హాజరు కాలేదు. ఉదయం పరీక్షలకు 337 మందికి 220 మంది (65 శాతం) హాజరవగా 117 మంది హాజరు కాలేదు. మధ్యాహ్నం పరీక్షలకు 123 మందికి 117 మంది (95శాతం) హాజరవగా ఆరుగురు హాజరు కాలేదు. పరీక్షకు హాజరైన అభ్యర్థులలో కోవిడ్ వచ్చిన వారు ఎవరు లేరు. స్క్రైబ్‌లో ఎవరూ పరీక్షలు వ్రాయలేదు.

## 28 నుంచి ఏపిపీజీఇసెట్ పరీక్షలు

**నిమిషం ఆలస్యమైనా అనుమతించరు**

**హాజరవుతున్న 28,726 మంది విద్యార్థులు**

**కన్వీనర్ ఆచార్య పేరి శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 26:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్, ఫార్మశీ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపిపీజీఇసెట్ ప్రవేశ పరీక్షలు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నాయని కన్వీనర్ ఆచార్య పేరి శ్రీనివాస రావు తెలిపారు. శనివారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వివరాలు వెల్లడించారు. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 28,726 మంది దరఖాస్తు చేసారన్నారు. పరీక్షకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరన్నారు.

**ఏపి, హైదరాబాదుల్లో 42 పరీక్ష కేంద్రాలు....**

రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం, భీమవరం, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్రంలో 40 పరీక్ష కేంద్రాలతో పాటు హైదరాబాదులో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ వెంట హాల్‌టికెట్, గుర్తింపు కార్డును తీసుకురావాలన్నారు. మాస్క్ ధరించడం, శానిటైజర్‌ను వినియోగించడం తప్పనిసరి అన్నారు. పరీక్షల కేంద్రాలకు గంటన్నర ముందుగా విద్యార్థులు చేరుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థికి శరీర ఉష్ణోగ్రత పరిశీలించి పరీక్షకు అనుమతిస్తారన్నారు. అనారోగ్య లక్షణాలు కలిగిన విద్యార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించేది లేదన్నారు. కోవిడ్ నియమావళిని అనుసరిస్తూ ఆన్‌లైన్ విధానంలో పరీక్షలను నిర్వహించడం జరుగుతోందన్నారు.

## బాల సుబ్రహ్మణ్యంకు ఘన నివాళులు



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 26:** రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్, శ్రీగాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం ప్రకృతి చికిత్సా లయం మహారాణి పేటనిర్వహణలో స్వరశిల్పి, గాన గంధర్వుడు, స్వర్గీయ శ్రీ పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం ఘన నివాళులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ యస్ లక్ష్మీనారాయణ ముందుగా బాలు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ప్రపంచము గర్వించదగ్గ గాన గంధర్వుడు బాలు అని అన్నారు. 1989-90 మధ్య కాలంలో కుటుంబ సభ్యులు, మామగారు ప్రకృతి చికిత్సాలయంలో వైద్యము చేసుకునే వారని, వారిని పరామర్శించుటకు బాలు వచ్చే వారని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నిగర్వి, నిరాడంబరుడు, ప్రజ్ఞాశాలి అయిన బాలు దేవలోకంలో దేవతలకు తన గానమృతమును వినిపిస్తూ ప్రజల హృదయాలలో అమరుడై ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, డాక్టర్ యస్ శ్రీ లక్ష్మి, దుతి, యస్ మహేష్, గేదెల శ్రీహరి, తాతారావు, డాక్టర్ బుచ్చిబాబు, భాస్కర్, మంగ, రమణ, కొండమ్మ మొదలగు వారు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఎన్నికల వేళ.. కొత్త కేసు చిక్కుల్లో ట్రంప్



ఎట్టి పరిస్థితుల్లోనూ రెండో సారి అమెరికా అధ్యక్ష పదవిని సొంతం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్న డొనాల్డ్ ట్రంప్ కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆయనకు అధికారాన్ని దూరం చేయటమే లక్ష్యమన్నట్లుగా వరుస ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే అమెరికన్లలో వ్యతిరేకత పెరగటం తెలిసిందే. దీనికి తోడు కరోనా వేళ ఆయన ప్రభుత్వం చేపట్టిన చర్యలు.. అమెరికా ఆర్థిక పరిస్థితి.. ట్రంప్ సర్కారు విధానాలు.. ఇలా అన్ని అంశాలు ఆయనకు వ్యతిరేకంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఇలాంటివేళ.. ఆయనకు మరో ఎదురుదెబ్బ తగిలినట్లుగా చెప్పాలి. వారసత్వంగా తనకు ఇవ్వాల్సిన ఆస్తిని ట్రంప్ ఇవ్వలేదంటూ ఆయన మేనకోడలు తాజాగా కోర్టును ఆశ్రయించింది. ఆస్తి విషయంలో తనను ట్రంప్ తో సహా కుటుంబ సభ్యులు మోసం చేశారని మేరీ ట్రంప్ ఆరోపిస్తున్నారు. ఆమె కంప్లైంట్ మేరకు న్యూయార్క్ స్టేట్ కోర్టులో అధ్యక్షుల వారిపై కేసు నమోదైంది. తమ తాత ఫ్రెడ్ ట్రంప్ కు సంబంధించిన ఎస్టేట్ లో తనకు వాటా రావాల్సి ఉందని.. దాని విలువ 10 లక్షల డాలర్లు ఉంటుందని మేరీ పేర్కొన్నారు. ట్రంప్ తో పాటు.. ఆయన సోదరి.. సోదరుడు మోసం చేసినట్లుగా మేరీ ఆరోపిస్తున్నారు. అయితే.. ఆమె వేసిన పిటిషన్ పై స్పందించేందుకు ట్రంప్ కుటుంబసభ్యుల తరఫు న్యాయవాదులు ఇష్టపడటం లేదు. కీలకమైన ఎన్నికల వేళలో ఇలాంటి ఉదంతం చోటు చేసుకోవటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ కేసు ఎన్నికల మీద ప్రభావితం చూపిస్తుందని చెప్పలేకున్నా.. ఇలాంటివి ఆయనకు చికాకును కలిగిస్తాయని చెప్పక తప్పదు.

## దేశంలోనే తొలిసారిగా ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టం రైలు



దేశరాజధాని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త రైలును తీసుకొచ్చింది. ఈ రైలుకు సంబంధించిన డిజైన్ను కేంద్ర పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ శుక్రవారం విడుదల చేసింది. కేవలం బ్రిటన్ జపాన్ లాంటి దేశాల్లో మాత్రమే ఉన్న ఈ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ రైళ్లను తొలి సారిగా మన దేశంలోకి తీసుకొచ్చారు. ఢిల్లీ – ఘజియాబాద్ – మీరట్ ప్రాంతాలను కలుపుతూ ప్రయోగాత్మకంగా ఈ నూతన రైలు మార్గాన్ని నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్టీఎస్) రైలు మార్గాన్ని నిర్మించడానికి ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది. దేశ రాజధాని ప్రాంతం వెంట ఆర్ఆర్టీఎస్ ప్రాజెక్టును ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వంతో పాటు ఢిల్లీ హర్యానా రాజస్థాన్ ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వాలు కలిసి ఎన్సీఆర్టీసీ పేరుతో జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేశాయి. ఆర్ఆర్టీఎస్ రైలు మార్గం నిర్మాణాన్ని ఈ కంపెనీ పర్యవేక్షిస్తుంది. ఈ తరహా రైళ్లు మామూలు రైళ్లకంటే రెట్టింపు వేగంతోప్రయాణించనున్నాయి. దీంతో ప్రయాణ సమయం తగ్గనుంది. పైలట్ ప్రాజెక్ట్ కింద 82 కిలోమీటర్ల మేర ఈ రైలు ట్రాక్ ను నిర్మించనున్నారు. ప్రస్తుతం ఢిల్లీ మీరట్ నగరాల మధ్య ప్రయాణానికి 3 4 గంటల సమయం పడుతోంది. ఈ కొత్త రైలు మార్గం అందుబాటులోకి వస్తే కేవలం గంట సమయమే పట్టనుంది. ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనుంది. ఆర్ఆర్టీఎస్ రైళ్లు స్టెయిన్లెస్ స్టీల్ బాడీతో నిర్మిస్తారు. వీటి బరువు చాలా తేలిక. అంతేకాక ఈ రైళ్లలో ఏసీ ప్రయాణికులకు వైఫై కూడా అందుబాటులో ఉంటుంది. 2023 నాటికి తొలిదశ ట్రాక్ నిర్మించాలని యోచిస్తున్నారు. 2025 నాటికి ఈ రైలుమార్గం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది.




వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలపై గొంతెత్తేందుకు దేశంలోని యావత్ రైతాంగం సిద్ధమైంది. పార్లమెంటరీ సాంప్రదాయాలను మంటగలుపుతూ... కేంద్ర ప్రభుత్వం అధికార బలంతో వ్యవసాయ బిల్లులను ఆమోదింపచేసుకున్న తీరుపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో.. రైతుల జీవితాలపాలిట శాపంగా మారనున్న బిల్లులకు వ్యతిరేకంగా... ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కోఆర్డినేషన్ కమిటీ (ఎఐకెఎస్‌సిసి), ఆలిండియా ఫార్మర్స్ యూనియన్ (ఎఐఎఫ్‌యు), భారతీయ కిసాన్ సంఘ్ (బికెయు), ఆలిండియా కిసాన్ మహా సంఘ్ (ఎఐకెఎం) ల పిలుపు మేరకు.. శుక్రవారం దేశవ్యాప్త నిరసనలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలోనూ పలు జిల్లాల్లో రైతులు రోడ్లపైకి వచ్చి తమ నిరసన తెలిపారు.

## యాంకర్ పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు ఏర్పాట్లు

**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 26:** యాంకర్ పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు ఏర్పాట్లు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రేపు జరిగే పరీక్షకు విశాఖ జిల్లావ్యాప్తంగా 56 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 15755 మంది విద్యార్థులు హాజరుకానున్నా రు. పరీక్షకు వచ్చే విద్యార్థులు వారి హాల్ టిక్కెట్లను ఆన్లైన్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని అధికారి రాజానా భాస్కర్ రావు విద్యార్థులకు సూచించారు. వీటితో పాటు సెల్ఫ్ డిక్లరేషన్‌ను కూడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రానికి ముందుగానే చేరుకోవాలని, కోవిడ్ నేపథ్యంలో విద్యార్థులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని కోరారు.

## గాన గంధర్వుడు బాలసుబ్రహ్మణ్యంకు నివాళి

**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 26:** సుప్రసిద్ధ గాయకుడు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యంకు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త ట్రిశ్రీ. కె కె రాజు గారిలి మరియు నియోజకవర్గ పరిధిలోని గల నాయుకులు పొల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి , మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ట్రిశ్రీ.కె కె రాజు గారిలి మాట్లాడుతూ అనేక భాషల్లో వేలాది గీతాలు పాడి ఎంతోమందిని అలరిచటమే కాకుండా ఎంతోమందిని గాయకులుగా తయారు చేసారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బానాల శ్రీను,చల్లా ఈశ్వరవు, రెయ్యి వెంకటరమణ,నీలి రవి,అల్లు శంకరావు,పీలా వెంకట లక్ష్మీ,యస్.పద్మారెడ్డి, కె.పి.రత్నాకర్,పైడి ప్రతాప్, స్వరూప్, వసంతల అప్పారావు, బి.గోవింద్, కె.చిన్నా, హనుమంతు, రాంబాబు, ప్రసన్న, చంద్రమౌళి, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## టీసీ, మార్కుల జాబితా కోసం విద్యార్థుల పడిగాపులు

**మధురవాడ, వార్తావళి, సెప్టెంబర్ 26:** విశాఖ జిల్లా, మధురవాడ చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తదుపరి చదువుల కోసం కాలేజి,ఐ టి ఐ,ఇతర సాంకేతిక కోర్సుల నిమిత్తం చేరాల్సి ఉన్నందున మార్కుల జాబితా, టీసిల కోసం ప్రభుత్వ పాఠశాలల ముందు విద్యార్థులు పడిగాపులు కాస్తున్నారు. చంద్రంపాలెం జడ్పీ పాఠశాల యందు ఈరోజు సెప్టెంబర్ 25 న పాఠశాల సిబ్బంది విద్యార్థుల కు మార్కుల జాబితా టీ సి ఇవ్వాల్సి ఉండగా,విద్యార్థులు ఈ రోజు పాఠశాలకు సంబంధిత పత్రాల నిమిత్తం హాజరయ్యారు, కాగా. పాఠశాల సిబ్బంది విద్యార్థుల కు మరలా అక్టోబర్ 1 వ తేదీన రమ్మని తెలపడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు నిరాశతో వెనుదిరిగారు. కాలేజీల అడ్మిషన్ కు సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.




## స్త్రీ రూపంలో ఉన్న హనుమంతుడు

శ్రీరాముడి పరమ భక్తుడైన ఆజన్మ బ్రహ్మచారి ఆంజనేయుడి గురించి తెలియని వారు ఎవరుంటారు. నిష్కల్మషమైన భక్తికి నిదర్శనంగా, భక్తులకు ఎల్లప్పుడూ అభయమిచ్చే కలియుగ దైవంగా హనుమంతున్ని హిందువులు పూజిస్తారు. హనుమంతుడిని భుజ బలానికి, వీరత్వానికి చిహ్నంగా భావిస్తాం. ఆజాను బాహుడై కండలు తిరిగిన దేహంతో ఆయన భక్తులకు దర్శనమిస్తాడు. ఇప్పటికీ చాలా వ్యాయామ శాలలు అందేనండి జిమ్ లలో ఆంజనేయ స్వామి విగ్రహం లేదా ఫొటో ఉండాల్సిందే. అయితే ప్రపంచంలో ఒకే ఒక చోటు మాత్రం హనుమంతుడు స్త్రీరూపంలో ఉంటాడు. ఆ మందిరం ఛత్తీస్ ఘడ్ లోని రతన్ పూర్ లో ఉంది. ఇందుకు సంబంధించిన విషయాన్ని ఈ కథనంలో తెలుసుకుందాం.

**అరుదైన ఆలయం**

హనుమంతున్ని స్త్రీ రూపంలో పూజించే ఆలయం ప్రపంచంలో ఇదొక్కటే. లిఛత్తీస్ ఘర్ రాష్ట్రంలో రతన్ పూర్ జిల్లాలో గిర్జబంద్ లోని ఈ ఆలయంలో హనుమంతున్ని దేవత రూపంలో పూజిస్తున్నారు. ఇక్కడ పూజలు నిర్వహించే భక్తులకు ఈ ఆలయంపై అపారమైన నమ్మకం ఉంది. ఈ ఆలయంలో దేవత రూపంలో ఉన్న హనుమంతున్ని ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందని విశ్వసిస్తారు. ఇక్కడ రాముడు, సీతాదేవిలను తన భుజాలపై మోస్తున్నట్లు ఉండే ఆంజనేయుని విగ్రహాన్ని కూడా చూడవచ్చు.

**ఈ విగ్రహం ప్రతిష్టాపన వెనుక ఉన్న కథ**

ఈ దేవాలయంలో హనుమంతుడి విగ్రహం స్త్రీ రూపంలో ఉండటం వెనుక పురాణ కథనం ఉంది. ఇక్కడ ఒకానొక కాలంలో పృథ్వీ దేవరాజ్ అనే రాజు ఉండేవాడు. అతను హనుమంతుడికి మిక్కిలి భక్తుడు. ఇదిలా ఉండగా ఆ రాజు కుష్టు రోగం బారిన పడుతాడు. దీంతో ఆత్మహత్య చేసుకోవాలని



నిర్ణయించుకుంటాడు. అదే రోజు రాత్రి హనుమంతుడు రాజు కలలో కనబడి తనకు మందిరం నిర్మించాలని చెబుతాడు. దీంతో రాజు తన ఆలోచనను విరమించుకుని హనుమంతుడికి దేవాలయం నిర్మిస్తాడు. విగ్రహ ప్రతిష్టాపన ముందు రోజు రాత్రి మరుసటి రోజు ఉదయం విగ్రహ ప్రతిష్టాపన చేయాలని భావించి రాజు నిద్ర పోతాడు. అయితే ఆరోజు రాత్రి మరోసారి హనుమంతుడు రాజుకు కలలో కనిపించి ఇక్కడికి దగ్గర్లో ఉన్న మహామాయ అనే కొలనులో తన విగ్రహం ఉందని దానిని తీసి ప్రతిష్టించాలని రాజును ఆదేశిస్తాడు. దీంతో రాజు ఆ సరస్సు వద్దకు వెళ్లి సేవకులతో విగ్రహాన్ని వెలికి తీయిస్తాడు. అయితే ఆ విగ్రహానికి ముక్కుపుడక ఉండటమే కాకుండా చూడటానికి స్త్రీ మూర్తి వలే ఉంటుంది. అయినా హనుమంతుడి ఆదేశాను సారం ఆ విగ్రహాన్ని తీసుకెళ్లి దేవాలయంలో ప్రతిష్టింపజేస్తారు.

**దక్షిణ ముఖంగా ఇక్కడ హనుమంతుడు**

ఈ ఆలయంలో హనుమంతుడు దక్షిణ ముఖంగా ఉంటాడు. ఆయన కుడి వైపు శ్రీ రాముడు, ఎడమ వైపు లక్ష్మణుడు ఉంటాడు. హనుమంతుడి కాలి కింద ఇద్దరు రాక్షసులు ఉంటారు. ఇక ఈ విగ్రహం ప్రతిష్టించిన తర్వాత రాజు కుష్టు రోగం పూర్తిగా సమిసి పోయింది. అంతే కాకుండా తనను దర్శించుకున్న వారికి చర్మరోగాలు పూర్తిగా నయమవుతాయని కూడా హనుమంతుడు రాజుకు తెలిపినట్లు ఇక్కడి వారు చెబుతారు. అంతే కాకుండా ఇక్కడకు వచ్చి స్వామి వారిని దర్శనం చేసుకున్న ప్రతి ఒక్కరి కోరిక నెరవేరుతుందని భక్తుల నమ్మకం. వివాహం త్వరగా జరగాలని, సంతానం కలగాలనే కోరికతో ఎక్కువ మంది భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు.

**దేవాలయానికి ఎలా వెళ్లాలి??**

రాయ్ పూర్ లోని స్వామి వివేకానంద ఎయిర్ పోర్ట్ రతన్ పూర్ కు చేరుకోవడానికి సమీప విమానాశ్రయం. ఎయిర్ పోర్ట్ నుంచి 140 కిలోమీటర్ల దూరంలో ఉండే బిలాస్ పూర్ కు నేరుగా క్యాబ్ లేదా బస్సు ద్వారా చేరుకోవచ్చు.
అక్కడి నుంచి రతన్ పూర్ కు 28 కిలోమీటర్లు. ఎయిర్ పోర్ట్ నుంచి రతన్ పూర్ చేరుకోవడానికి దాదాపు 5 గంటల సమయం పడుతుంది. రతన్ పూర్ కు సమీప రైల్వే స్టేషన్ బిలాస్ పూర్ జంక్షన్. ఈ స్టేషన్ నుంచి రతన్ పూర్ 25 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. స్టేషన్ బయట క్యాబ్, బస్సుల ద్వారా మీరు సులభంగా గమ్యస్థానం చేరుకోవచ్చు.

**దగ్గర్లో ఉన్న పర్యాటక ప్రదేశాలు**

ఈ దేవాలయానికి దగ్గర్లోనే కాలభైరవ మందిరం ఉంది. ఈ దేవాలయంలో కాలభైరవ విగ్రహం 9 అడుగుల ఎత్తులో ఉంటుంది. అంతే కాకుండా అతి పురాతన లక్ష్మి దేవి మందిరం కూడా ఇక్కడకు దగ్గర్లోనే ఉంది.

**ఈ క్షేత్ర సందర్శనకు సరైన సమయం**

రతన్ పూర్ లో వేసవి కాలంలో వాతావరణం చాలా వేడిగా ఉంటుంది. కాబట్టి ఈ ఆలయం సందర్శనకు శీతాకాలంలో పర్యటన చాలా మంచిది. అక్టోబర్ నుంచి మార్చి మధ్య ఈ ఆలయాన్ని సందర్శించేందుకు సరైన సమయం. ఇక్కడికి వెళ్లడం ద్వారా స్త్రీ రూపంలో పూజలందుకునే ఆంజనేయున్ని స్వయంగా చూసిన అతి కొద్ది మందిలో మీరూ ఒకరు కావచ్చు.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006